సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 8 ఫిబ్రవరి 2024 : పేజీలు 12

# టోల్గేట్ సిబ్బందిపై వైసీపీ నాయకుడు దాడి

## - ముగ్గురుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



**రామాపురం మేజర్ న్యూస్:** కర్నూలు –చిత్తూరు 40 వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి టోల్గేట్ దగ్గర మంగళవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన దాడి ఘటనలో టోల్గేట్ సిబ్బంది జాల ప్రవీణ్ పై లక్కీ రెడ్డి పల్లి మండలం పాలెం గొల్లపల్లి వైఎస్ఆర్సిపి నాయకుడు ఎంపీటీసీ భర్త శివ శంకర్ నాయుడు మరో ముగ్గురు కలిసి తనపై దాడి చేసినట్లు బుధవారం రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివెల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామానికి చెందిన జాల ప్రవీణ్ బండపల్లి టోల్గేట్ ప్లాజా నందు ఉద్యోగం చేస్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం అర్ధరాత్రి సమయంలో డ్యూటీలో ఉండగా లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గొల్లపల్లి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు ఎంపీటీసీ భర్త శివశంకర్ నాయుడు ఇన్నోవా కారులో రాయచోటి నుంచి కడప వైపు వెళ్తుండగా టోల్గేట్ ప్లాజా వద్ద సిబ్బంది గేట్ తీయలేదని తనతో పాటు తన అనుచరులు ముగ్గురు కలసి దాడి చేశారని దాడిలో తీవ్రంగా గాయపరిచినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడు తెలిపినట్లు చెప్పారు. గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఫిర్యాదు దారుడు చేసిన ఫిర్యాదు మేరకు వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివెల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## సమయపాలన పాటించని వ్యవసాయ శాఖ అధికారులు



4 వ

## సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు లేదు



4 వ

## చిట్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో అగ్ని ప్రమాదం



3 వ

## ప్రత్యేక హెూదాపై సిఎం వ్యాఖ్యలు హాస్యాస్పదం

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రత్యేక హెూదాపై ఏపి సిఎం జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు సిఎం జగన్ వైఖరి అని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రత్యేకహెూదా ఎండమావిగా కనిపిస్తోందని, చట్టంలో పొందుపరచలేదని, కనీసం కోర్టుకు వెళ్లెనా సాధించుకునే వాళ్లమని, తమపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే తప్ప హెూదా సాధ్యం కాదని

మిగతా 2లో

## పోలింగ్ కేంద్రాల నిర్వాహణలో ఎలాంటి లోపాలు ఉండరాదు



### -జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** పోలింగ్ కేంద్రాల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం పీలేరు మండలంలోని కోటపల్లి గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను మరియు పీలేరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన లేఅవుట్ ప్రకారం అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందిలో ఖాళీలు లేకుండా చూసుకోవాలని ఆర్డిఓ ను మరియు తాసిల్దార్ని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల బిఎల్ఓలను పలుప్రశ్నలు అడిగిఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల విధులలో బిఎల్ఓ ల పాత్ర చాలా ముఖ్యమైనదని, పోలింగ్ అయ్యేంతవరకు కీలకపాత్ర పోషిస్తారు అన్నారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలలలో విద్యుత్తు, తదితర సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఏర్పాటు చేయబోయే బేరి కేడింగ్ పై పోలీసు సిబ్బందిని పలు ప్రశ్నలు అడిగారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తరాదన్నారు. అనంతరం ఆర్డిఓ రంగస్వామి, పీలేరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తహసిల్దార్‌కు, సెక్టోరల్ అధికారులకు, బిఎల్ఓ లకు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీ లో రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, పీలేరు మండల తహసిల్దార్ మహబూబ్ బాషా, సర్వేయర్లు, సెక్టోరల్ అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

## 15 నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తా..

### - ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వైసిపి అధిష్టానం తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు, ఈనెల 15 తేదీ నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఉదయం నడింపల్లి లోని సమితి ఆఫీస్ దగ్గరలో ఉన్న మాజీ కౌన్సిలర్ చింతకుంట జయలింగారెడ్డి నివాసం వద్ద మునిసిపల్ కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. అనంతరం మీడియా సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ పేదలకు పథకాల లబ్ధి అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేశామని, తమ ప్రభుత్వానికి అనుకూలమని నియోజకవర్గ పరిధిలో నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల నుంచి అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో పార్టీలోని అందరి నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ఎన్నికలకు సిద్ధం అవుతున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వర్గ పోరు వల్ల తమకు అనుకూలమని ప్రజా సమస్యల పైన టిడిపి పార్టీ

మిగతా 2లో

## వేముల మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

### -ఎంపీపీ చల్లా గంగాదేవి
### -జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి




**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలంను ప్రతి ఒక్కరూ ఆదర్శ మండలంగా తీర్చిదిద్దటానికి సహకరించాలని ,అలాగే ముఖ్యమంత్రి ఆశయాల కు అనుగుణంగా పని చేద్దాం అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెంకట నారాయణ, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఉదయం వేముల లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ అధ్యక్షతన,మండల సర్వసభ్య సమావేశం ను ఎంపిడిఓఏ విజయ రాఘవ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు,జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ,మండలంలో అన్నీ పంచాయతీలలో పక్కాగృహాలు

మిగతా 2లో

## అన్ని సచివాలయాలలో నవరత్నాలు - పేదలందరికి ఇండ్లు పట్టాల రిజిస్ట్రేషన్

### -కమీషనర్ శ్రీనివాస రావు



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో అన్ని సచివాలయాలలో ఇంటి పట్టణానికి సంబంధించి నారాయణ రెడ్డి పల్లె లే అవుట్ లో ఇచ్చిన పట్టాల రిజిస్ట్రేషన్ జరుగుతున్నట్లు కమీషనర్ శ్రీనివాస రావు తెలిపారు. పట్టణంలోని పలు సచివాలయాలలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ పట్టణంలో అత్యధిక సంఖ్యలో దాదాపు 6400 మందికి ఇంటి పట్టాలు ప్రభుత్వం ఇచ్చిందని,లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా ఈ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా,రిజిస్ట్రేషన్ సజావుగా సాగేందుకు ప్రజలకు టోకన్లు జారీ చేసి నిర్దేశిత సమయం లో చేస్తున్నట్లు తెలిపారు. రాయచోటి సబ్ రిజిస్టర్ గురుస్వామి టెక్నీకల్ టీమ్ సహకారం తో త్వరలో 100%పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తామని అన్నారు. ఆయా సచివాలయాలలో రిజిస్ట్రేషన్ ఏర్పాట్లు మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున పర్యవేక్షించారు.

## టిడిపి గెలుపు కోసం కృషి చేస్తున్నాం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కుమారుడు, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్ లో ఉన్న వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎప్పుడూ తన తండ్రి వరదరాజుల రెడ్డి అధికారం కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని కొట్టి పారేశారు. బ్రేకింగ్ న్యూస్ పేరుతో తనకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇచ్చారని వైరల్ కావడంలో తన ప్రమేయం నయాపైసా కూడా లేదన్నారు. పూర్తి వివరాలు తెలుసుకోకుండా లింగారెడ్డి మీడియా సమావేశం లో అవాకులు చవాకులు పేలడం సరి కాదన్నారు. పార్టీ ప్రయోజనాల కోసం తాము అంకితమై ఉన్నామని వివరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ్ వాదీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### -ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భవనాసి వెంకట సుబ్బరాయుడు.



**సిద్దవటం మేజర్ న్యూస్:** సమాజ్ వాదీ పార్టీ ఇంచార్జిలు ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి పల్లె బాట కార్యక్రమం నిర్వహించాలని సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు భవనాసి వెంకట సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని కనుములోపల్లి సమాజ్ వాదీ పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షులు భవనాసి వెంకట సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లాలోని ఇంచార్జిలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గజ్జల వెంకట సుబ్బారెడ్డి, డేవిడ్, కార్యదర్శి అలిశెట్టి సుబ్బరాయుడు, కడప ఎంపీ అభ్యర్థి షేక్ ఇమాం బాషా, కడప ఎంఎల్ఏ అభ్యర్థి కొప్పోలి స్వప్న, బద్వేలు ఎంఎల్ఏ అభ్యర్థి భవనాసి వెంకట రమ్యశ్రీ, రాజంపేట ఎంఎల్ఏ అభ్యర్థి షేక్ షెహెనాజ్, రైల్వే కోడూరు ఎంఎల్ఏ అభ్యర్థి నగిరిపాటి విజయ్ కుమార్, కమలాపురం బత్తల నాగేశ్వర రావు యాదవ్, మైదుకూరు ఎంఎల్ఏ అభ్యర్థి మీసాల నాగ మునెయ్య, జమ్మలమడుగు ఎంఎల్ఏ అభ్యర్థి ఎద్దుల రమేష్, రాయచోటి ఎంఎల్ఏ అభ్యర్థి బి బాల బసిరెడ్డి, ప్రొద్దుటూరు ఎంఎల్ఏ అభ్యర్థి కరింటి పెద్దన్న యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కూశెట్టి వీరలక్ష్మీ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దరియా సునీత తదితరులు పాల్గొన్నారు.

## 41 మద్యం బాటిళ్లు పట్టివేత

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండలం లోని సి.బయనపల్లె గ్రామ సమీపంలో అక్రమంగా మందు అమ్ముతున్న , అదే గ్రామానికి చెందిన గజ్జా బ్రహయ్య అను వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద 41 మద్యం బాటిల్లను స్వాదీనం చేసుకొన్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పోలీసు స్టేషన్ కు అందిన సమాచారం మేరకు సి. బయ్యనపల్లెను సందర్శించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బ్రహ్మయ్యను అదుపు లోకి తీసుకుని, అతని వద్ద ఉన్న 41 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



# టీడీపీలోకి భారీగా వలసలు

### -వైసీపీని వీడి టీడీపీలో చేరిన 200 కుటుంబాలు
### -పుత్తా నరసింహారెడ్డి గెలుపుకు కృషి చేస్తామని హామీ



**చెన్నూరు మేజర్ న్యూస్:** కమలాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పుత్తా నరసింహ రెడ్డి సమక్షంలో చెన్నూరుకు చెందిన పలువురు వైసీపీకి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు.మండలంలోని చెన్నూరు పంచాయితీకి చెందిన నెలటూరు వెంకట రమణా రెడ్డి, పొట్టిపాటి హనుమాన్ రెడ్డి, ఆధ్వర్యంలో చెన్నూరుకు చెందిన నేలటూరు వెంకట సుబ్బారెడ్డి, పొట్టిపాటి రాజగోపాల్ రెడ్డి,జగదీష్ రెడ్డి,పొట్టిపాటి తరుణ్ రెడ్డి,పొట్టిపాటి ఆంజనేయులు రెడ్డి,పొట్టిపాటి శివారెడ్డి,పి.శేషారెడ్డి, రంగారెడ్డి,చిన్నా కుటుంబాలతో పాటు వారి అనుచరులతో కలిసి పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో బుధవారం సాయంత్రం టీడీపీలో భారీగా చేరారు.ఈ సందర్బంగా చెన్నూరుకు విచ్చేసిన పుత్తా నరసింహా రెడ్డికి బాణాసంచా పేలుస్తూ, పూలతో,గజమాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం భాహిరంగా సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా పుత్తా నరసింహా రెడ్డి మాట్లాడుతూ మైలవరం జలాశయంలో 16 టీఎంసీలు నీళ్లు ఉన్న కేసీ కెనాల్ నీళ్లు ఇవ్వలేక పంటలు పండించకుండా క్రాప్ హాలిడే ప్రకటించారని మనకు అసమర్థత ఎమ్మెల్యే ఉన్నాడన్నారు.జగన్మోహన్ రెడ్డి దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాను.మేము అధికారంలోకి వస్తే ఇల్లు కట్టించి తాళాలుచేతికి ఇస్తామని చెప్పారని ఇంతవరకు ఎంతమందికి ఇచ్చారు చెప్పాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలరని చెప్పారు.వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం నెలటూరు వెంకట రమణా రెడ్డి,పొట్టిపాటి హనుమాన్ రెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు పుత్తా నరసింహా రెడ్డిని అధికారంలోకి తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా తామంతా పనిచేస్తామని వారు తెలిపారు. అందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వేముల మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

**(మొదటి పేజీ తరువాయి)** వేగవంతంగా పూర్తి చేయాలన్నారు,అలాగే గ్రామాలలో వేసవి సమీపిస్తోంది అని ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలని అలాగే, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,ప్రతి పథకం లబ్దిదారులకు చేరాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు.అదికారులు తప్పకుండా సమయ పాలన పాటించాలని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అధ్వర్యంలో లో పాడ నిధులతో వేముల మండలం లో అనేక సంక్షేమ పథకాలను చేపట్టినట్లు తెలిపారు, వ్యవసాయ అధికారి చెన్నా రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పంట నమోదు చేస్తున్నాం అని కావున ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని అన్నారు,ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని, అలాగే చిని రైతులు సాగులో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఆర్డబ్ల్యూఎస్ శివారెడ్డి మాట్లాడుతూ పాడా నిధుల ద్వారా మండల వ్యాప్తంగా ఇంటింటికి మంచినీటి పథకం లో భాగంగా కుళాయి కనెక్షన్ ఇస్తున్నామని, అంతేకాకుండా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మిస్తూ బోరుబావులు ద్వారా మంచి నీరు అందిస్తున్నామని, పలు గ్రామాలలో అండర్ డ్రైనేజీ చేపట్టామన్నారు. ఆసరా, అనేక సంక్షేమ పథకాలు, ఉపాధి పనులపై ఆయా శాఖల అధికారులు,వివరణ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామాలలో విద్యుద్దీపాలు పై, పారిశుధ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎక్కడా తాగునీటి సమస్యలేకుండా పరిష్కరించాలన్నారు.అలాగే గ్రామాలలో వైద్య సిబ్బంది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో వరుసగా రెండో సారి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు.ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మండలం లో 65 మందికి గుండె ఆపరేషన్‌లు చేపించం అని అలాగే నులిపురుగుల నివారణ కోసం టాబ్లెట్‌లు పంపిణీ చేస్తున్నాం అని అలాగే మార్చిలో పోలియోచుక్కలు వేస్తామని డాక్టర్ అఫ్రిన్ తెలిపారు.మండలం లో ఏదైనా చిన్న చిన్న పెండింగ్ పనులు ఉంటే సర్పంచ్ నిధులు నుంచి పూర్తి చేయాలని తెలిపారు,అలాగే మండలం కి పాడ ద్వారా 750 విది దీపాలు మంజూరు అయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు, వైస్ ఎంపీపీలు లీలావతి,నరసింహ రెడ్డి,ఎంపీటీసీలు మరకా మల్ రెడ్డి, బాబ్జాన్,గీతాంజలి,లక్ష్మి దేవి ,ఏపీవో నాగ సులోచన ,ఏపియం మంజునాథ,సర్పంచ్‌లు, నాగేళ్ళ మహేశ్వర రెడ్డి,సాకే రమంజనమ్మ, ఆంజనేయులు, చంద్ర,అర్జున, చెన్న రెడ్డి,నిర్మల,రామాంజనేయులు రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,అదికారులు పద్మావతి,సులోచన, ఏఈ అబ్దుల్లా,యం ఈఓ రఫిక్,వెంకటేష్ ,నిత్య,హరి,అదికారులు ఉన్నారు.

## 15 నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తా..

**(మొదటి పేజీ తరువాయి)** ప్రజా సమస్యల పైన ఏనాడు పోరాటం చేయలేదని తెలిపారు. టిడిపి నాయకులు రాజకీయాలను పదవులుగా భావిస్తున్నారని,ప్రజల అభిమానాన్ని, నమ్మకాన్ని కోల్పోయారని తెలిపారు.తాను ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏకపక్షంగా వైసిపి అభ్యర్థిగా తనను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. గత 15 రోజుల నుండి తమ వైసిపి పార్టీకి చెందిన కౌన్సిలర్లను టిడిపి నాయకులు కొనుగోలు చేసే ప్రయత్నం చేశారని, దాదాపు 15 మంది కౌన్సిలర్లను వారి దగ్గరికి వెళ్లి 12.5 లక్షల డబ్బులు ఇస్తామని వారిని ఒత్తిడి చేసి బెదిరించి, ప్రలోభాలు పెట్టారన్నారు. ఇలాంటి పనులు టిడిపి నాయకులు మానుకోవాలని, టిడిపి నాయకుల కోరిక నెరవేరలేదని, ఎప్పటికీ వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు, మిగతావారు తమ వెంట ఉండాలని తెలిపారు. తమ కౌన్సిలర్లను కొనుగోలు చేసే ప్రయత్నం మానుకోవాలని టిడిపి నాయకులకు విజ్ఞప్తి చేశారు. మరోమారు ఇదే జరిగితే దండన తప్పదని వారికి హెచ్చరించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, ఇద్దరు మండలాధ్యక్షులు, కౌన్సిలర్లు, డైరెక్టర్లు, ఇతర నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్యాస్పదం

**(మొదటి పేజీ తరువాయి)**సిఎం అసెంబ్లీలో మాట్లాడడం శోచనీయమన్నారు. లోక్‌సభలో బిజెపికి మెజారిటీ ఉన్నప్పటికీ రాజ్యసభలో లేదన్నారు. రాజ్యసభలో బిల్లులు ఆమోదం పొందాలంటే వైకాపా ఎంపిల మద్దతు అవసరమన్నారు. కానీ షరతులు విధించకుండా అన్ని బిల్లులకు వైకాపా మద్దతిచ్చిందన్నారు. వైకాపా చేతకానితనం, పిరికితనం, చిత్తశుద్ధి లేకపోవడం ఇందుకు కారణమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి రోజు నుంచి ప్రత్యేకహోదా అమలు చేస్తామని తులసిరెడ్డి అన్నారు.

## విద్యార్థిని మృతి

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామంలో 8వ తరగతి చదువుతున్న మౌనిక మృతి పట్ల కుటుంబీకులు, బంధువులు, విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామం అంతా విషాదముతో నిండిపోయింది. ఈ మరణ వార్తతో గ్రామంలోనే కాక చుట్టు పరిసర ప్రాంతాల్లో కూడా, మౌనికక వచ్చిన అనీమియా వ్యాధి పట్ల విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ వ్యాధి లక్షణాలను మరణించిన విషయం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా , ప్రభావతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు మౌనిక భౌతికాయానికి నివాళు లర్పించారు. అనంతరం, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం :వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నాయకులు నంద్యాల కొండారెడ్డి బాబు ష్యూరిటీ బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 61 వ రోజు బుధవారం సాయంత్రం మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీలోని రాజ రాజేశ్వరి కాలనీ నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోని ఇంటింటా తిరిగి ప్రచారం చేస్తున మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, యువనాయకులు నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని రెడ్డి ,తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ సూర్య నారాయణ రెడ్డి వార్డ్ నెంబర్ ఇస్మాయిల్ మాజీ ఎంపీటీసీలు పేట రమణ ఖదీర్ ఎమ్మనూరు శేఖర్ రెడ్డి చెల్లుబోయిన రామకృష్ణ చింతల సాయి మనోజ్ కుమార్ చింతల నారాయణ రావు వద్ది బాలుడు లక్ష్మి పేట గురివి రెడ్డి మార్తల గురివిరెడ్డి అర్కటవేముల కృష్ణారెడ్డి శ్రీధర్ రెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ రెడ్డి పాములేటి నర్సింహులు బద్వేలి రవీంద్రారెడ్డి చీమల రాజశేఖర్ రెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు నక్కలదిన్నె సుబ్బారెడ్డి పల్లేటి రాముడు రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ జిసిపుల్లయ్య ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ పల్లా శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అపద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి గద్య దిగిపోవాలని భూపేష్ రెడ్డి సతీమణి జ్యోతిమ్మ అన్నారు నియోజకవర్గంలోని మైలవరం మండలం భోగాల కట్ట, బొగ్గుల పల్లె గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి భార్య జ్యోతమ్మ,, తల్లి సరస్వతమ్మ ముందుగా గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జ్యోతమ్మ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి పేద మధ్యతరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందిపాలు చేశారన్నారు. ఇంటి పన్ను, కరెంటు చార్జీలు, బస్సుచార్జీలు,పెంచారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ,కట్టకుండా నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. శనగ రైతులకు కనీసం మద్దతు ధర 6500ఇవ్వకుండా మోసం చేసారన్నారు. కార్యక్రమం లో కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, దీప్తి, లక్ష్మి,సుబ్బలక్ష్మమ్మ,కులాయమ్మ, దస్తగిరిరమ్మ, కేసి, ప్రతాపరెడ్డి, వెంకట ప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, రవి, మోహన్, ప్రభాకర్ రెడ్డి,గంగిరెడ్డి, రామచంద్రారెడ్డి,నీలకంఠారెడ్డి, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన కొండూరు, పంజం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు నియోజకవర్గానకి చెందిన స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయన చిరునవ్వుతో అందరిని పలకరించినట్లు వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం నియోజకవర్గంలోని ఎన్నికలవేళ పెనగలూరు చిట్వేల్ ఓబులవారిపల్లె కోడూరు పుల్లంపేట పలు సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపిలో 50 కుటుంబాలు చేరిక

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** పట్టణంలోని 12వ వార్డు ప్రశాంతి నగర్ లోని గంగాధర లక్ష్మయ్య హరికృష్ణ సుదర్శన్ శీను లతో పాటు 50 కుటుంబాలు జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్సీపి పార్టీ చేరారు. గంగాధర మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి తమ వంతు కృషి చేస్తామని జై సుధీర్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలని, అది మనందరి బాధ్యతని తెలియజేశారు.



# చిట్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో అగ్ని ప్రమాదం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరగడంతో చిట్వేలి మండలంలోని ప్రజలు సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గరికి హుటాహుటిన రావడం జరిగింది కార్యాలయంలోని రికార్డులు పూర్తిగా కాలిపోయి ఉంటాయేమోనని సబ్ రిజిస్టర్ అతని సిబ్బంది హుటాహుటిన రక్షణ చర్యలు చేపట్టారు ఏది ఏమైనాప్పటికీ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కనీసం పాటించవలసిన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని రికార్డులు పూర్తిగా కాలిపోతే బాద్యులు ఎవరు ఉంటారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు అక్కడ పనిచేసే సిబ్బంది నిర్లక్ష్యం అడుగడుగునా కనబడుతుంది కంప్యూటర్ ఉన్న రూములో దాదాపు సంవత్సరం రోజుల నుంచి ఏసీ పనిచేయకపోయినా సిబ్బంది పట్టించుకోకపోవడం దారుణం కంప్యూటర్లు అక్కడ ఉన్న బ్యాటరీలు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా ధ్వంసం అయ్యాయి కంప్యూటర్ రూమ్ లో ఉన్నరికార్డులు కూడా పూర్తిగా కాలిపోయాయి ఏది ఏమైనప్పటికీ సబ్ రిజిస్టర్ ఆఫీసులో ప్రైవేటు వ్యక్తులు ఎక్కువగా అక్కడ ఉండడం బాధ్యత లేకపోవడం ఇలాంటి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఇప్పటికైనా సబ్ రిజిస్టర్ ఆఫీసులో ప్రైవేటు వ్యక్తుల యొక్క ఆధిపత్యాన్ని తగ్గించి ప్రభుత్వ సిబ్బంది అక్కడ పని చేసినట్లయితే




బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారని చెప్పవచ్చు కంప్యూటర్లు ఇబ్బంది కాలిపోయినప్పుడు కంప్యూటర్ లో ఉండే డేటా కూడా పూర్తిగా పాడైపోతుంది కచ్చితంగా ప్రభుత్వం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేకపోతే ఇంకేమైనా కారణాలు ఉన్నాయన్న రీతిలో విచారణ జరపాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు ఎంతో విలువైన భద్రత అయిన రికార్డులకు జాగ్రత్తలు పాటించరా ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు విషయం తెలిసిన వెంటనే సంబంధిత ఫైర్ ఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో హుటాహుటి నా సంఘటనా స్థలానికి సందర్శించి మంటలను అదుపులోకి తీసుకురావడంజరిగింది .

# 15 నుండి వినియోగంలోకి రైతు బజార్ సేవలు

### -మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఫిబ్రవరి నెల 15వ తేదీ నుండి పులివెందులలో నిర్మించినటువంటి రైతు బజార్ సేవలు వినియోగంలోకి రానున్నాయని రైతు పండించే ఉత్పత్తులకు నేరుగా విక్రయించుకునే అవకాశంతో అన్ని రకాలుగా ప్రయోజనాలు కలవని మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటు చిన్నప్ప, మరియు వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు తెలియజేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలో భాగంగా వైయస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు కోటి రూపాయల వ్యయంతో మార్కెట్ యార్డ్ ఆవరణంలో రైతు బజార్ రూపొందించి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అన్ని రకాల కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి నెల 15వ తేదీన సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం అయ్యాయని, ఆకుకూరలు కూరగాయలు పండించినటువంటి రైతులు వాటిని నేరుగా వినియోగదారులకు అందించేందుకు ఈ రైతు బజారు ఉపయోగపడుతుందని రైతాంగానికి తక్కువ ఖర్చుతో పాటు వినియోగదారునికి తక్కువ ధరలకే ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు రైతు బజార్ దోహదపడుతుందని, వీటిని గాను ఆకుకూరలకు 16



స్టాల్స్ కూరగాయలకు 25 స్టాల్స్ నిత్యవసర సరుకులకు 10 స్టాల్స్ అందుబాటులోకి రానున్నాయని రైతు బజార్లో సిబ్బందిచే నిరంతర భద్రత పర్యవేక్షణ మరియు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని కావున రైతాంగం మరియు వినియోగదారులు ఈ కార్యక్రమాలు సద్వినియోపరుచుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రత్నరాజు, సూపర్వైజర్ రామకృష్ణ, ఎస్టేట్ ఆఫీసర్ రుచిత, మరియు మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

### -ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్



**చెన్నూరు మేజర్ న్యూస్ :** కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని కనపర్తిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు.హౌసింగ్ డీఈ గంగన్న,ఏఈ మేనిల్,ఎంపిటిసి రఘురామి రెడ్డిలతో కలసి బుధవారం జగనన్న కాలనీలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణాల విషయంలో అధికారులంతా సమన్వయంతో పనిచేసి మిగిలి ఉన్న పనులు పూర్తిచేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ నెల ఆఖరి కల్లా లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేయాలని ఆయన తెలిపారు.అదేవిధంగా కాంట్రాక్టర్ ప్రేమ సాగర్,గృహ నిర్మాణ ఇంజనీర్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు చొరవ తీసుకుని పనులు వేగవంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు, అదేవిధంగా వీలైనంత తొందరగా పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఈనెల ఆఖరి కల్లా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ గంగన్న, హౌసింగ్ ఏఈ మేనిల్,వైసీపీ నాయకులు రఘురామి రెడ్డి,కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## కూలింగ్ వాటర్ క్యాన్లు వితరణ

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు కోఆప్షన్ సభ్యుడు అస్సానయ్య వాటర్ క్యాన్లు వితరణ చేశారు. బుధవారం ఆపాఠశాల హెచ్ఎం శివ మునెమ్మకు క్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా కోఆప్షన్ మాట్లాడుతూ తన కుమారుడు ఈ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి ప్రయోజకుడుఅయ్యాడని, పోస్టల్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం లభించిందన్నారు. దీంతో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు అవసరమయ్యే కూలింగ్‌వాటర్ క్యాన్లు వితరణ చేసినట్లు వివరించారు. అలాగే పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు వైఎస్ఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమర్నాథరెడ్డి, వికాస్ పాఠశాల వ్యవస్థాపకుడు నజీర్ బాషా, కోఆప్షన్ అస్సానయ్య కలిసి బహుమతులు ప్రదానం చేశారు.ఉపాధ్యాయులు ధర్నారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, బాబు, మహబూబ్ బాషా, పిఇటి రాజశేఖర్ పాల్గొన్నారు.



## డిఎంహెచ్ ఆకస్మిక తనిఖీ



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు బుధవారం ఆకస్మికతనికి నిర్వహించారు. డెలివరీ రూము, ఓపి, ల్యాబ్ రూమ్‌లో పరిశీలించిన అనంతరం, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల గర్భవతుల నమోదును, పిల్లల పరిశీలన నమోదును మెరుగుపరచాలని సూచించారు. గురువారం జరగనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం కు ఆల్బండాజడ్ మాత్రలను అన్ని స్కూళ్లకు పంపిణీ చేయాలని తెలిపారు. మార్చి మూడో తారీకు జరగనున్న పల్స్ పోలియో ప్రోగ్రాం కూడా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సాయిచరిత, గణేష్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ సుభద్ర స్టాఫ్‌నర్స్ భారతి,శ్యామల, ఖాజా మొద్దీన్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన పై అవగాహన కార్యక్రమము
### -మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల పురపాలక సంఘం నగరి గుట్ట నందు గల అర్బన్ హెల్త్ సెంటర్ నందు బుధవారం మునిసిపల్ కమిషనర్ జి.రమణా రెడ్డి మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్. హాఫీ జుల్లా, కౌన్సిలర్లు శాంతమ్మ ,సుజాతమ్మ కలిసి జాతీయ నులిపురుగుల నిర్మూలన పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు పిల్లలకు నులిపురుగుల నిర్మూలన వల్ల ప్రయోజనాలు అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడమైనది ఫిబ్రవరి 9 2024 డి వార్మింగ్ మాత్రలు ఉచితంగా అంగన్వాడి పాఠశాలలు స్కూలు కళాశాలలులలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది కావున స్కూల్ యాజమాన్యం స్కూలు విద్యార్థిని విద్యార్థులకు అందరికీ తప్పనిసరిగా డివార్మింగ్ టాబ్లెట్స్ తప్పనిసరిగా ఇప్పించవలసిందిగా కోరడమైనది తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్,మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాత్ర-2 సినిమా ప్రీమియర్ షో వీక్షించిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కథాంశం ఆధారంగా చిత్రీకరించిన యాత్ర 2 సినిమా ప్రీమియర్ షో ప్రదర్శన బుధవారం శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చెయగా సాయంత్రం 6 గంటలకు విజయవాడ బెంజ్ సర్కిల్ లోని ట్రెండ్ సెట్ మాల్ లో గల క్యాపిటల్ సినిమాస్ స్క్రీన్ నంబర్ 5 లో ప్రదర్శించిన ప్రీమియర్ షో కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులతో కలసి ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ వీక్షించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతి శిఖరాలు అధిరోహించాలి : ఏఎస్ఐ ప్రభాకర్

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని కోమన్నూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లింగాల పోలీసుల ఆధ్వర్యంలో క్రమశిక్షణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగ శేఖర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికై మన పాఠశాలకు ప్రభుత్వం ఎంతో విలువైన ఐ ఫ్ పి బోర్డులు సరఫరా చేయడం జరిగిందని వీటిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లింగాల ఏఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వము సరఫరా చేసిన ఐఎఫ్‌బి బోర్డులు కాపాడుకోవడంతో పాటు మీరందరూ పాఠశాలలో క్రమశిక్షణగా మెలగాలని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్ షూస్ ఐడి కార్డు లు విధిగా ధరించాలని హెయిర్ స్టైల్ విషయంలో అజాగ్రత్త వహించవద్దని అన్నారు. ఒకవేళ మీరు క్రమశిక్షణ పరంగా జాగ్రత్త వహించకపోతే చట్టప రంగా కఠిన చర్యలు తీసుకుం టామని, మేము పాఠశాలకు ముందస్తు సమాచారం లేకుం డా ఆకస్మికంగా తనిఖీ చేస్తామ ని అప్పుడు ప్రవర్తన సరిగాలేని విద్యార్థులపట్ల చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కానిస్టేబుల్ అశోక్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు లేదు
### -మున్సిపల్ ఇంచార్జ్ వైయస్.మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రభుత్వానికి ఎన్ని అవరోధాలు ఎదురైనప్పటికీ సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని పులివెందుల పట్టణ పరిధిలో కొనసాగుతున్నటువంటి గడపగడపకు వైకాపా ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని బుధవారం మధ్యాహ్నం 03:30 నిమిషాలకు పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక ఉలిమెళ్ళ సచివాలయ పరిధిలోని చిన్న కొండారెడ్డి కాలనీ, పిడబ్ల్యూడి కాలనీ తదితర ప్రాంతాల్లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రతి ఇంటి గడపకువెళ్లి ప్రతిఒక్కరి కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలకు తెలియచేశారు,అలాగే భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల లో జగన్మోహన్ రెడ్డి మరియు అవినాష్ రెడ్డికి మద్దతుగా నిలవా లని ప్రజలకు తెలియచేశారు,కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ హఫీజ్, మున్సిపల్ కమీషనర్ రమణా రెడ్డి, కోడి రమణ, జె. సి. ఎస్ ఇంచార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ కోడిరమణ, నాయకులు శ్రీనివాస రెడ్డి, శ్రీరామ రెడ్డి, ఉలిమేళ్ల గ్రామ నాయకులు, సిద్దయ్య నాగరాజు, సంపత్, రాజేష్, రవి,సుభాష్, కాలనీ రవి, వాలంటీర్స్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని పోలింగ్ కేంద్రాలను త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తంబళ్లపల్లె నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెలిగల్లు, బండమీదపల్లి, సిద్దవరం, కలిచెర్ల ఎన్ ఓ పల్లి ,గుర్రంవాండ్లపల్లి, కోటకాడపల్లి పంచాయతీలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్, ర్యాంప్, ఎలక్ట్రిసిటీ సౌకర్యాలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ నాయక్ ,ఆర్ డి టి గౌరీశంకర్ ఆర్ ఐ రమేష్ ఎంఇఓ లు మనోహర్, రామకృష్ణ, విఆర్‌ఓలు నీలిమ, శ్రీనివాసులు నాయుడు, శ్రీరాములు,వెంకటేష్ , బిఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై అక్రమ కేసులను అరికట్టాలి



**సిద్దవటం మేజర్ న్యూస్:** దళితులపై అగ్రవర్ణకులాల వారు మోపుతున్న అక్రమ కేసులను అరికట్టే చర్యలు తీసుకోవాలని ఎపి దళిత వేదిక మండల అధ్యక్షులు శివకుమార్ అధికారులను కోరారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ మురాషావలి, ఎంపిడివో ఉమామహేశ్వరావు, ఎస్.ఐ పెద్ద ఓబన్న ను బుధవారం వారు మర్యాద పూర్వకంగా కలసి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ అర్హులైన దళితులకు ఇళ్ల స్థలాలు, డీకేటి భూములు మంజూరు చేసి ఆదుకోవాలని తహసీల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నారాయణ, చలపతి, లక్ష్మణ్, చిన్నయ్య, వెంకట రమణ, నాగేంద్ర, ప్రవీణ్ కుమార్, లక్ష్మి నరసింహ, ఈశ్వరయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వ్యవసాయ శాఖ అధికారులు

**చిట్వేలు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం వ్యవసాయ శాఖ అధికారులు సమయపాలన పాటించడం లేదని తీవ్ర విమర్శలు ఉన్నాయి బుధవారం 11 గంటలకు కూడా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం మూసివేసి ఉండడం రైతులకు సలహాలు ఇవ్వవలసిన మండల వ్యవసాయ శాఖ అధికారులు ఈ విధంగా వ్యవహరించడం మండలంలోని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారిని వివరణ అడగకగా తను కోడూరు ఏడి ఆఫీస్ లో విధి నిర్వహణలో భాగంగా వెళ్లాలని హాయ్ రా తెలియజేయడం జరిగింది ఏది ఏమైనాప్పటికీ వ్యవసాయ శాఖ అధికారు సమయపాలన పాటించాలని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కులగణన సర్వే త్వరతగిన పూర్తి చేయండి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో బుధవారం జరుగుతున్న కుల గణన సర్వే త్వరతగిన పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల స్పెషల్ ఆఫీసర్ సందప్ప హెచ్చరించారు. ఆయన సమీక్షలో మాట్లాడుతూ కుల గణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని మొక్కు బడిగా చేస్తే వారే బాధ్యత వహించాలని సూచించారు. మండలంలో 90 శాతం కుల గణన సకాలంలో పూర్తి చెయ్యని వారి వివరాలు ఇవ్వాలని స్పెషల్ ఆఫీసర్ ఇంచార్జ్ ఎంపీడీవో ఆనంద్ కుమార్ ను ఆదేశించారు. అదేవిధంగా నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు ఈనెల తొమ్మిదో తేదీన ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం ఆల్బెండజోల్ నివారణ గోడపత్రికలను ఆయన ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, ఎంఈఓ త్యాగరాజు, డాక్టర్ ముని కుమార్, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం
### - నిందితుడు అరెస్ట్

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకల చెరువు మండలంలోని బురకాయలకోట పెట్రోల్ బంక్ సమీపంలో అదే గ్రామానికి చెందిన ఎన్ భావజాన్(40) స్థానికులకు అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారంతో ఎస్సై తిప్పేస్వామి తన సిబ్బందితో దాడి చేసి అతని వద్ద 20 అక్రమ మద్యం 180 ఎం.ఎల్ బాటిల్లను స్వాధీనం చేసుకొని నిందితుడి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.దాడిలో ఏఎస్ఐ నజీర్ భాష, సిబ్బంది సుబ్రహ్మణ్యం, మహేష్, చిరంజీవి పాల్గొన్నారు.



## బద్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం కమల్ ప్రభాస్ వినతి



**కలసపాడు మేజర్‌న్యూస్** : బద్వేల్ నియోజకవర్గంలోని జాతీయ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ అసెంబ్లీ టికెట్ కోసం జాతీయ ఎస్సీ కమిషన్ నెంబర్ పిఎం కమలమ్మ తనయుడు కమల్ ప్రభాస్ ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విజయవాడరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు బద్వేల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం వినతి పత్రం దాఖలు చేసినట్లు మాజీ ఎస్సీ నేషనల్ కమిషన్ నెంబర్ పీఎం కమలమ్మ తెలిపారు. రానున్న 2024 ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ తరఫున బద్వేల్ ఎస్సీ రిజర్వేషన్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ కోసం కమల్ ప్రభాస్ దాఖలు చేసినట్లు వారు తెలిపారు. గతంలో వారు బద్వేల్ నియోజకవర్గ యువత ఇన్చార్జిగాను. పని చేశారన్నారు. ఈకార్యక్రమంలోజిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులు, పాల్గొన్నారు.

## గోపవరం ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపిసిఆర్పిఎఫ్ నాయకులు



**బద్వేలు, మేజర్ న్యూస్ :** గోపవరం ఎస్సైగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రవికుమార్ ను బుధవారం సాయంత్రం ఏపీసిఆర్‌పిఎఫ్ రాష్ట్ర మీడియాఇన్‌ఛార్జ్ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ నాగేండ్ల, వెంకటసుబ్బారెడ్డి, కావలి డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మల్లికార్జున, కలిగిరి మండల ప్రెసిడెంట్ బండారు మధుసూదన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహేంద్ర తో కలిసి నేడు దుశ్శాలువ, పూలకుండీతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో జరిగే అవినీతి అక్రమాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలకు సేవాదృక్పథంతో పనిచేచి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని తెలియజేచి వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఏపీసిఆర్‌పిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు

## మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం అందిస్తున్న మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నమయ్య జిల్లా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జ్ పిడి శశికళ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్సీ బాలసదనాన్ని ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బాలసదనంలోని వంట,నిత్యవసర, వసతి గదులను ఆమె పరిశీలించారు.పిల్లలకు అందిస్తున్న సరుకులు వంటలను ఆమె పరిశీలించారు. బాలసదనంలో అతి తక్కువ మంది పిల్లలు ఉన్నారని ప్రతి అంగన్వాడీ వర్కర్లు పిల్లలను బాలసదనంలో చేర్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఏటా జూన్ జూలై మాసంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను చేర్పించాలన్నారు. ఉన్న పిల్లలకు మంచి భోజనాలు అందించాలన్నారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ అరుణమ్మ పై నాగేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఇన్ఫర్మేషన్ ఆక్ట్ పై పరిశీలించి నివేదికలు ఉన్నతాధికారులకు పంపించినట్లు ఆమె తెలిపారు.అనంతరం అంగన్వాడి సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలలోని 52 అంగన్వాడీ కేంద్రాలు నాడు-నేడు కింద ఎంపికయ్యాయని ఆయా పాఠశాలలకు సంబంధించిన వారు బ్యాంకులోఖాతాతెరవాలన్నారు.తొందరలోపనులుప్రారంభించాలని సూపర్వైజర్లకుసూచించారు.ఈకార్యక్రమంలోడిసిపిఓవినోద్, బాలసదనం సూపర్వైజర్ చెల్లమ్మ, సూపర్వైజర్లు దాద్ బి అరుణమ్మ సుజాత హేమలత పాల్గొన్నారు

## నులిపురుగుల నివారణకు కృషి చేయాలి : ఎంపిడిఓ దివిజ సంపతి

**వేంపల్లె మేజర్ న్యూస్:** నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపిడిఓ దివిజ సంపతి అన్నారు. బుధవారం ఎంపిడిఓ సభాభవనంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం సందర్భంగా 1 నుంచి 19 ఏళ్ల వయసు పిల్లలు అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలు అందుబాటులో ఉంటాయని, ఒకటి నుంచి రెండేళ్ల పిల్లలకు సగం మాత్ర, 2-19 ఏళ్ల పిల్లలకు ఒక మాత్ర ఆహారం



నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్లను విడుదల చేసిన ఎంపిడిఓ

తర్వాత తీసుకోవాలన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, బరువుతగ్గడం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. నులి పురుగుల నివారణకు తల్లిదండ్రులు తమ పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి, హెచ్ఇ షఫిఉన్నిషా, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వర్ణలత, పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి, సిహెచ్ఓ బసవయ్య, ఆయా సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేసిన అల్లం శ్రీనివాసులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల గ్రంథాలయానికి సైకాలజీ స్టేట్ ఫేమ్ అయిన అల్లం. శ్రీనివాస్ గ్రంథాలయం లో పాఠకుల సంఖ్య పెరగడం చూసి విద్యార్థి, విద్యార్థినిలకు పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు వితరణ చేశారు. అలాగే డీఎస్సీ, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకి ఉపయోగపడే సైకాలజీ, జనరల్ స్టడీస్ మెటీరియల్ ను కూడా గ్రంథాలయానికి వితరణగా అందజేశారు. ఇంకా ఏదైన ఉపయోగపడే పుస్తకాలు ఉన్నను వితరణగా ఇవ్వడానికి సిద్దంగా ఉన్నానని ఆయన తెలియజేసారు. అల్లం శ్రీనివాస్ కు గ్రంథాలయ అధికారి ఆఫ్రిది ధన్యవాదములు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జె వి వి జిల్లా కార్య వర్గ సభ్యులు ఖాసీంవల్లి పాఠకులు రంగనాయకులు, యస్విత తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధి కొరకు 23 కోట్ల రూపాయలతో బడ్జెట్

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి..



**కడప మేజర్ న్యూస్ :** గ్రంథాలయాల ఆధునీకరణ కొరకు 23 కోట్ల రూపాయలతో వార్షిక బడ్జెట్ కేటాయింపులు చేసినట్లు కడప జిల్లా గ్రంథాలయం చైర్ పర్సన్ లింగాల ఉషారాణి అన్నారు, 2024 -25 సంవత్సరానికి సంబందించి జిల్లా గ్రంథాలయంలో సమావేశం నిర్వహించి చైర్ పర్సన్ ఉషారాణి మాట్లాడుతూ అభివృద్ధి కొరకు సుమారు 23 కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదించడం జరిగిందన్నారు, ఇందులో కొత్త పుస్తకాల కొనుగోలు కొరకు ఒక కోటి యాభై లక్షల రూపాయలు, కంప్యూటర్స్ , జిరాక్స్ మిషన్, ఫర్నిచర్స్ కొనుగోలు నలభై లక్షల రూపాయలు , నూతన భవన నిర్మాణాల కొరకు మూడు కోట్ల రూపాయలు , గ్రంథాలయాల ఆధునీకరణ కొరకు ఐదు కోట్ల అరవై లక్షల రూపాయలు , సిబ్బంది జీతాలు, పెన్షన్లు. పొరుగు సేవల సిబ్బంది వేతనాలు 13 కోట్ల 63 లక్షల రూపాయలను జిల్లా సర్వ సభ్య సమావేశం లో ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు, గత 5 సంవత్సరాల కంటే ఎక్కువగా 2023-2024 సంవత్సరం జనవరి మాసం వరకు వివిధ మునిసిపాలిటీలు , పంచాయితీల గ్రంథాలయ సెస్స్ ద్వార సుమారు 3 కోట్ల 57 లక్షల రూపాయలు జిల్లా గ్రంథాలయ సంస్థకు జమ కావడం జరిగిందన్నారు, ఇంకను వసూలు కావలసిన గ్రంథాలయ సెస్స్ బకాయి మొత్తం సుమారుగా 9 కోట్ల రూపాయలు వివిధ మునిసిపాలిటీలు, పంచాయితీలు, జిల్లా గ్రంథాలయ సంస్థల నిధులకు జమచేయవలసి ఉన్నది ఈ సెస్స్ బకాయిల వసూలు కొరకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వారి తరఫున సూపరింటెండెంట్ కే బాదుల్లా, వయోజన విద్యా ఉప సంచలకులు వెంకట సుబ్బారెడ్డి , డివిజినల్ పంచాయితీ అధికారి మస్తాన్ వల్లి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సయ్యద్ అమీరుద్దిన్, సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస చార్, ఉప గ్రంథాలయ అధికారి పవన్ కుమార్, కార్యాలయ సిబ్బంది, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## పరిశోధన పత్ర ప్రదర్శనలో మిట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

- తృతీయ,ఐదవ బహుమతులు కైవసం

**కురబలకోట,మేజర్‌న్యూస్** : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - డేటా సైన్స్ విభాగానికి చెందిన రెండవ సంవత్సర విద్యార్థులు పరిశోధన పత్ర ప్రదర్శనలో ప్రతిభ కనబరిచి మూడవ మరియు ఐదవ బహుమతులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.పలమనేరు సమీపంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల జాతీయ స్థాయిలో అన్వేషణ - 2024 పోటీలలో జి.బిందుశ్రీ ,జి.జయశ్రీలు వివరించిన పరిశోధన పత్రానికి మూడవ బహుమతిగా 10000 నగదు బహుమతి బండి జీవిత,పి.కార్తీక్ లకు ఐదవ బహుమతి లభించినట్లు ఆయన అన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు అభినందనలు తెలియజేశారు.



## రాజన్న రైతు రాజ్యం..మన కాంగ్రెస్‌తోనే సాధ్యం

- సోషల్ మీడియా చైర్మెన్‌లకు ఘన సన్మానం



**రాయచోటి, మేజర్‌న్యూస్:** పాఠకులను, ప్రేక్షకులను సహాయపడుతూ ఆకట్టుకోవడంలో సోషల్ మీడియా నెంబర్ వన్ అని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అన్నమయ్య జిల్లా చైర్మన్‌లు కమ్మంపాటి నరేష్,ఎస్.యం.రఫీలు అన్నారు. ఎందుకంటే ఎవరైనా తమ కంటెంట్‌ని అప్‌లోడ్ చేయవచ్చును, ఆన్‌లైన్‌లో రాజకీయ నాయకుల ముఖచిత్రాలు, సమాచారాన్ని చేయవచ్చు. ఉదాహ రణకు,ఒక ఔత్సాహికసంగీతకారుడు'రాజన్నరైతు రాజ్యము... మన కాంగ్రెస్ తోనే సాధ్యము' 'కాంగ్రెస్‌లో షర్మిలమ్మరాకతోను...ఏపీలో పూర్వ వైభవం తీసుకొచ్చెను'ఫేస్బుక్ లో పాటను పోస్ట్ చేసి, వారి స్నేహితుల నెట్‌వర్క్‌లో తక్షణ దృశ్యమానతను పొందవచ్చు, వారు దానిని వారి నెట్‌వర్క్‌లలో భాగస్వామ్యం చేయవచ్చును అని వారన్నారు. అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్లుగా నియమితులైన నరేష్,రఫీలకు బుధవారం స్థానిక పార్టీకార్యాల యంలో డీసీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్, మదనపల్లి నియోజక వర్గ నాయకులు రెడ్డి సాహెబ్‌లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా చైర్మెన్ లు మాట్లాడుతూ లేనిది ఉన్నట్టుగా, ఉన్నది లేనట్టుగా సృష్టించి, చిత్రీకరించి సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాన్ని చేపట్టి అధికారంలో వచ్చిన వైసీపీ, ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న టిడిపిలు రాష్ట్రానికి ప్రత్యేక హొదా సాధించడంలో పూర్తిగా విఫలమయ్యారున్నారు. రేపు జరిగే ఎన్నికల్లో వైసిపి, టిడిపి చేసే అసత్య ప్రచారాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో తీసుకెళ్తామన్నారు. 'మార్పు కావాలి...కాంగ్రెస్ రావాలి'నినాదంతో ప్రజల్లోకి వెళ్లి బిజెపి అరాచక పాలన ను ఎండ కడుతూ, రాహుల్ గాంధీ ప్రధాని చేయడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ అమీర్ భాష, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రెటరీ రమణమ్మ,పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్,పట్టణ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ,గాలివీడు మండల అధ్యక్షుడు జాఫర్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కా ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎక్కడ ఎవరు ఆపదలో ఉన్నా, వెంటనే స్పందించే మొదటి వ్యక్తిగా ముక్కా రూపానందరెడ్డి పేరొందారు. ఆయన బుధవారం తిరిగి మరొకసారి అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి చేయూతనిచ్చారు. రైల్వే కోడూర్ అంబేద్కర్ నగర్ కు చెందిన పులివెల శ్రీనివాసులు గత కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్యం పాలయ్యాడు. ఊపిరితిత్తుల్లో నెమ్ము చేరడంతో తీవ్రమైన స్వస్థతకు గురి అయిన శ్రీనివాసులు చికిత్స నిమిత్తం డబ్బులు సర్దుబాటు కాక ఎంతో ఇబ్బందికి గురి చాలా అవుతున్నాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకొని ,ట్రీట్మెంట్ కోసం వాళ్లు ఎదుర్కొంటున్న బాధలను గ్రహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కా రూపానంద రెడ్డి సూచన మేరకు తమ ఫౌండేషన్ తరపున వెంటనే స్పందించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి ,పులివెల శ్రీనివాసులకు చికిత్స నిమిత్తం 30,000 ఆర్థిక సహాయాన్నిఅందించారు. ఈ కార్యక్రమంలో పులివేల నాగభూషణం పులివేల సుబ్బరాయడు పులివేల రామకృష్ణ ,సిహెచ్ రమణ, నాగేంద్ర, సావిత్రమ్మ బుజ్జమ్మ, నారపరెడ్డి రాజ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి రెడ్డి, ముక్కా వారి పల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్ సాలవ రమణ రాజు స్థానికలు పాల్గొన్నారు.

## సచివాలయాలు, పోలింగ్ కేంద్రాలు తనిఖీ

తహసీల్దార్ మురాషావలి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని టక్కోలు, మాచుపల్లి సచివాలయాలు, లింగంపల్లి, కడపాయపల్లి, టక్కోలు పోలింగ్ కేంద్రాలను బుధవారం తనిఖీ చేసినట్లు తహసీల్దార్ మురాషావలి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని లింగంపల్లి, కడపాయపల్లి, టక్కోలు లోని రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని విద్యుత్, ఫర్నిచర్, నీటి వసతి, బాత్రూం, డోర్లు,ర్యాంపు,నీటికులాయి సౌకర్యం ఉందని ఇంటర్నెట్, ఫైబర్ సదుపాయం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 10 సచివాలయాలకు గాను 8 సచివాలయాలను తనిఖీ చేశామని సిబ్బంది ఆన్లైన్ హాజరు, మూమెంట్ రిజిస్టర్ లను పరిశీలించామన్నారు. అలాగే మండలంలోని 40 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

## ఘనంగా రామ్ భాయ్ అంబేద్కర్ 126వ జయంతి

– జిల్లా బీఎస్పీ అధ్యక్షులు డిఎస్ జయరామ్

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ అంబేద్కర్ సతీమణి రామ్ భాయ్ అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డిఎస్ జయరామ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన దువ్వూరులోని బీఎస్పీ కార్యాలయంలో బుధవారం రామ్ భాయ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జయరామ్ మాట్లాడుతూ బహుజనుల బిడ్డల భవిష్యత్తు కోసంతన బిడ్డలను త్యాగం చేసిన త్యాగమూర్తి మాత రామ్ భాయ్ అంబేద్కర్ అని అన్నారు. దేశంలో ప్రతి మహిళ రామ్ భాయ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమన్ని మైదుకూరు ఇంచార్జి దండు లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షులు జయరామ్ తెలిపారు.సమావేశంలోబీఎస్పీ మహిళ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



రామ్ భాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# బీటీ కళాశాలకు యూనివర్సిటీ హోదా చారిత్రాత్మక నిర్ణయం

– వైసీపీ ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి – సీఎం జగన్,ఎంపీ మిథున్ రెడ్డి చిత్రపటాలకి పాలాభిషేకం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని చారిత్రాత్మక బీటీ కళాశాలకు యూనివర్సిటీ హోదా ఇవ్వడం శుభపరిణామమని వైసీపీ నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు పేర్కొన్నారు.బుధవారం బీటీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కళాశాల ప్రతిష్టను మరింత పెంచేందుకు వైకాపా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే బిటీ కళాశాలను ప్రభుత్వ పరం చేయడం,యూనివర్సిటీ హోదా కల్పించడంజరుగిందన్నారు.ముఖ్యంగా రాజంపేట పార్లమెంట్ పెద్దిరెడ్డి సభ్యులు మిథున్ రెడ్డి,మంత్రి డాక్టర్ రామచంద్రా రెడ్డి బీటి కళాశాల గొప్పతనాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వివరించి యూనివర్సిటీ హోదా రావడానికి ప్రత్యేకంగా కృషి చేశారని కొనియాడారు.ఈ కళాశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు.బీటీ కళాశాలకు యూనివర్సిటీ హోదా రావడం ఈ ప్రాంత విద్యార్థులకు ఓ వరమన్నారు.అనంతరం జడ్పిటిసి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బీటి కళాశాలకు యూనివర్సిటీ హోదా కల్పించడం పట్ల పూర్వ విద్యార్థిగా తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.నోబెల్ బహుమతి గ్రహీత,ప్రముఖ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మన జాతీయగీతం జన గణమనను బెంగాలీ నుండి ఇంగ్లీషులోకి తర్జుమా ఇక్కడ నుండే చేయడం గర్వకారణ మన్నారు. చివరగా మున్సిపల్ ఛైర్మన్ వి.మానూజా రెడ్డి వైస్ చైర్మన్లు నూర్ అజాం,జింక వెంకటా చలపతిలు మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థితిలో నిలిచారని, రాష్ట్రపతి, గవర్నర్ముఖ్యమంత్రి పదవులు అలం కరించారని గుర్తు చేశారు.ఎంపీ మిథున్ రెడ్డి చొరవ తో బీటీ కళాశాలకు యూనివర్సిటీ హో దా,మదనపల్లికి మెడికల్ కళాశాల మంజూరయ్యాయని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంత ప్రజలు మరోసారి వైసీపీకి అండగా నిలవాలన్నారు.అంతకు ముందు ముఖ్య మంత్రి జగన్, ఎంపీ మిథున్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీటి కళాశాల ప్రిన్సిపాల్ జి.ఆనంద రెడ్డి,వెంకట శివారెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు,జెడ్పిటిసి ఉదయ్ కుమార్,మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి,వైస్ ఛైర్మన్లు జింకా వెంకటా చలపతి,నూర్ అజాం,మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,కౌన్సిలర్లు బి.ఏ.ఖాజా,ఈశ్వర్ నాయక్,ఎస్.వి.రమణ,వెంకట శివారెడ్డి, రాజేష్,వేణుకమ్మ,వైసీపీ నాయకులు సలీం,బాల గంగాధర్ రెడ్డి,సాయి శేఖర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి,నీరుగట్టి వెంకట్రమణ,భువనేశ్వరిసత్య,ఇర్ఫాన్ ఖాన్,పసుపు రవి,యువనాయకులు కొత్తఇండ్లు ఇర్ఫాన్,కోటూరి ఈశ్వర్,లారా తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనుల పర్యవేక్షణ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు రాజుల కాలనీ నుండి సరస్వతి నగర్,లక్ష్మీ నగర్, యానాదికాలని, గాంధీనగర్,బెస్త కాలనీల మీదుగా జరుగుతున్న ప్రధాన డ్రైనేజీ కాలువ పనులను ఎస్ఈఎంసీ వీరన్న,డిఈ మురళి కొండారెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ లు పర్యవేక్షించారు. ఎంపీ నిధులతో చేపట్టిన దాదాపు 45 లక్షల రూపాయల పనులను వారు పర్యవేక్షించడంతో పాటు కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా పనులను నిర్వహించారని తెలిపారు. అలాగే పనులు వేగవంతంగా నిర్వహించడంతో పాటుప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ వినోద్ కుమార్ రెడ్డి,కాంట్రాక్టర్ నీలం వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి – జనసేన కూటమి ప్రభంజనంలో వైకాపా గల్లంతు

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యం – పట్టణ టిడిపి అధ్యక్షులు భవాని ప్రసాద్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టిడిపి – జనసేన కూటమి ప్రభంజనంలో వైకాపా గల్లంతవడం ఖాయమని టిడిపి మదనపల్లి పట్టణ అధ్యక్షులు జోళపాలెం భవాని ప్రసాద్ పేర్కొన్నారు.మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భవాని ప్రసాద్ మాట్లాడుతూగంగాధరనెల్లూరులోజరిగిన రా... కదలి రా భహిరంగ సభకు ప్రజలు బ్రహ్మరథం పడుతూపెద్దఎత్తునహాజరైతమమద్దతును తెలపడం హర్షణీయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం ఖాయమని పేర్కొన్నారు.ఇప్పటికేప్రజలునిజాలు తెలుసుకున్నారని ప్రజావ్యతిరేక విధానాలను అవలంభించిన ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,మేకల రెడ్డి శేఖర్, బొమ్మిశెట్టి పురుషోత్తం,తులసిధర్ నాయుడు,జీవీ, సుబ్రమణ్యంరెడ్డి,దుర్గాప్రసాద్,చల్లా నరసింహులు ,సాకే కృష్ణమూర్తి, రామాంజనేయులు, దాదు, సికిందర్,నిస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం

– కాంగ్రెస్ స్టేట్ ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ వెల్లడి



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ పేర్కొన్నారు.బుధవారం నిమ్మనపల్లె మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా అఖండ నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.ఇందులో భాగంగానిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్ ఖాన్ ఆధ్వర్యంలో బూత్ కమిటీల ఏర్పాటు చేసి వారికినియామకపత్రాలను అందజేశామన్నారు. ఇప్పటికే అధికార వైఎస్ఆర్సిపి విధానాలతో రాష్ట్ర ప్రజలు పూర్తిగా విసిగిపోయా రని,వచ్చే ఎన్నికల్లో ఆపార్టీకి గుణపాఠం తప్పదన్నారు.రాష్ట్రం,దేశంలో ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఏపీసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పార్టీ క్రమంగా బలం పుంజుకుంటోం దన్నారు.ఆమె ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆరు సూత్రాల ప్రణాళికతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలోకి దిగుతోందని స్పష్టం చేశారు.

# బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



వార్డులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 13,19 వార్డులలో భూపేష్ రెడ్డిబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు బుధవారం జమ్మల మడుగు మున్సిపాలిటీ పరిధిలోని 13 19 వార్డులలో ""బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ ""కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బ రామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మున్సిపాలిటీ పరిధిలో పన్నులు తగ్గిస్తా మని ప్రతి ఇంటికి తాగునీరు అందేలా కుళాయిల కనెక్షన్ ఇప్పిస్తామని అంతేకాకుండా పండ్ల బండ్ల దగ్గర వార్డులలో తిరిగి తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు అలాగే మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు అందిస్తాం న్నారు.దీపం పతం కింద ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు. ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఒక్కొక్కరికి 15000 తల్లికి వందనం కింద అందిస్తామని చెత్త పై పన్నువేసి ఈ చెత్త సైకో ప్రభుత్వాన్ని గద్దె దించాలని సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ శివనాత్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి , దేవగుడి యూత్, క్లసరించారు ముద్రా బాల పుల్లారెడ్డి . యూనిట్ ఇంచార్జ్ గైబు వలి భూత్ ఇంచార్జ్ ముద్దన శంకర్ రెడ్డి. శివ నారాయణ రెడ్డి. ఉపేందర్ రెడ్డి. శంకర్ రెడ్డి. సోమశేఖర్ రెడ్డి. శేఖర్ రెడ్డి. అయూబ్. ఫక్రుద్దీన్. చంద్రశేఖర్ రెడ్డి. రెడ్డి బాబు. వెంకటరెడ్డి. పరమేశ్వర్ రెడ్డి. కృష్ణారెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి. గోపాల్ రెడ్డి.. హరి ప్రసాద్ రెడ్డి. మురలీధర్ రెడ్డి. సుధీర్. సుబ్బయ్య. జమ్మలమడుగు మున్సిపాలిటీకి చెందిన తెలుగు దేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



పండ్ల బండ్ల దగ్గర టిడిపి మేనిఫెస్టో వివరిస్తున్న భూపేష్ రెడ్డి

**41వ వార్డు గాడిద కొట్టాల వద్ద బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ**

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** పట్టణంలో, నియోజకవర్గ పరిధిలో గత పది సంవత్సరాలలో అభివృద్ధి ఏమాత్రం ముందుకు సాగలేదు. ఏ ఏరియాలో చూసిన దుర్గంధం, దోమలు, పాడై పోయిన రోడ్లు, పనిచేయని వీధిలైట్లు ఇలా సమ స్యల వలయంగా మారి, వైసిపి ఎమ్మెల్యే రాచమల్లు పరిపాలనలో నియోజకవర్గం అభివృద్ధికి దూరమైంది. వచ్చే ఎన్నికల్లో టిడిపి ఇంచార్జ్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి కి ఓటు వేసి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తారని ప్రవీణ్ రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి, సోదరి హరిత రెడ్డి ఇంటింటి ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి



చేశారు. అలాగే రాష్ట్రంలో బాబు పాలన రావాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో 41 వార్డ్ శూలం శివప్రసాద్, లక్ష్మీదేవి,37 పొట్టి పాటి గంగాధర్,మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవులదస్తగిరయ్య, ద్వారకా నగర్ గంగా సుధాకర్ యాదవ్ ,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ఆచార్ల కాలనీమార్తలప్రతాపరెడ్డి,చౌటపల్లి శివ నరసిం హులు, ఆరో వార్డు కుల వెంకటేష్ హొటల్ మధు,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులకు అభివృద్ధి అంటే తెలుసా




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ నాయకులకు అభివృద్ధి అంటే తెలుసా అని వారేనని మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వసంతపేటలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి గురించి వారికి అవగాహన లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు లో జరిగే బ్రిడ్జ్, మార్కెట్, బస్టాండ్ ఇంతవరకు పూర్తి కాలేదని, మున్సిపల్ పార్క్ విషయములో నిధుల దుర్వి నియోగం జరిగిందన్నారు. రామేశ్వరం నుండి విజయకుమార్ సర్కిల్ వరకు డివైడర్ల ఏర్పాటు అసౌకర్యంగా మారిందన్నారు. పాలకేటంద్రం ప్రారంభిస్తేనో, ఫ్యాక్టరీలు వస్తేనో అభివృద్ధి అం టారని తెలిపారు.తన కార్యాలయం ప్రారంభోత్స వానికి వచ్చిన ప్రజలంతా స్వచ్ఛం దంగా వచ్చిన సోమవారం వసంతపేటలోని తమ కార్యాలయం ప్రారంభోత్సవానికి దాదాపు 2000 మంది ప్రజలు స్వచ్ఛందంగా వచ్చినవారేనని, వారందరికీ ధన్య వాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి స్థానికులు ఎవరూ రాలేదని ఎంపిపి, కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి మాట్లాడటం సరికాదని, కేవలం ఎంపిపి ఇంటి సమీపం నుండే అధికంగా వచ్చారన్నారు. శ్రీనివాసులరెడ్డి ని విమర్శించే స్థాయి ఎంపిపి శేఖర్ యాదవ్ కు లేదన్నారు. ప్రజా సమస్యలపై బాక్సులు ఏర్పాటు చేస్తే తనపైనే ఫిర్యాదులు వస్తాయని తెలిపారని, తన పై వస్తే వారికిబాధఏమిటన్నారు.ఈకార్యక్రమంలో సోము లవారిపల్లె మాజీ వార్డు మెంబర్ పూల ఖాజా, నాయకులు ఈశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప పార్లమెంట్ లేదా అసెంబ్లీ స్థానానికి అవకాశం కల్పించండి

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్

**కడప మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఎమ్మెల్యే ఎంపీ స్థానాలకు పోటీ చేయదలచిన ఆశా వహుల దరఖాస్తు విజయవాడలోని ఆంధ్రరత్న భవన్లో స్వీకరణ జరుగుతుంది అందులో భాగంగా బుధవారం కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ కడప పార్లమెంట్ స్థానానికి లేదా కడప అసెంబ్లీ స్థానానికి పోటీ చేయుటకు అవకాశం కల్పించమని దరఖాస్తు దాఖలు చేశారు ఈ సందర్భంగా సుమంత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బండి కుటుంబం కడప జిల్లాలో గత 40 సంవత్సరముల నుండి కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎంతో కీలకంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేసిందని గుర్తు చేశారు తన తండ్రి జిల్లాలోని సీనియర్ నాయకుడు బండి జకరయ్య కార్యకర్త స్థాయి నుండి ప్రస్తుతం ఏపీసీసీ ఉపాధ్యక్షుడిగా నంద్యాల పార్లమెంట్ ఎన్నికల కోఆర్డి నేటర్ గా సేవలు అందిస్తున్నారు గతంలో సేవాదళ్ జిల్లా చైర్మన్గా కడప నగర అధ్యక్షునిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దశలవారీగా పార్టీకి అంకితభావంతో ఉంటూ జిల్లాలో ఒక పారిశ్రామికవేత్తగా ప్రజలకు అండగా ఉంటూ అందరి మన్నులను కలిగి ఉన్నారు అలానే నా తల్లి బండి మార్తమ్మ కడప మండల వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు ఎన్నో సేవలు చేస్తూ ఉన్నారు ప్రస్తుతం నేను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్రంలోనే అత్యధిక ఓట్లతో నెగ్గిన అధ్యక్షుడిగా గుర్తింపు పొంది యువతలో మరి ముఖ్యంగా కడప ప్రజలలో గట్టి పట్టణ యువ నాయకుడిగానాకుకాంగ్రెస్‌పార్టీ గుర్తింపు తీసుకు వచ్చింది నేను ఎన్నికైన నాటి నుంచి యువత విద్యార్థులు ప్రజల పక్షాన అండగా ఉంటూ అనేక పోరాటాలు కార్యక్రమాలు నిర్వ హిస్తూ మంచి



ఆదరణ కలిగి ఉన్నాను ఒక ప్రజా ప్రతినిధిగా ఎన్నికయి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేటందుకు శ్రేయ శక్తుల కృషి చేస్తానని నాకు కడప పార్లమెంట్ స్థానానికి గాని లేదా కడప ఎమ్మెల్యేస్థానానికి గాని పోటీ చేయుటకు అవకాశం కల్పించవలసినదిగాకోరానని తెలియ జేశారు దరఖాస్తు చేయు సమ యంలోసుమంత్ కుమార్ వెంటకడపపార్లమెంట్‌పరిధిలోనిఅన్ని నియోజక వర్గాలకు సంబంధించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్‌నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ములకలచెరువు తహసిల్దార్‌గా అనిల్ కుమార్ బాధ్యతలు...



తహసిల్దార్ అనిల్ కుమార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల నూతన తహసిల్దార్ గా అనిల్ కుమార్ బుధవారం కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈయన ఎన్నికల నియమావళి లో భాగంగా అనంతపురం జిల్లా వజ్రకరూరు నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని సహచర రెవెన్యూ ఉద్యోగులు తనకు పూర్తి సహకారం అందించాలని రైతులను వారి సమస్యలపై కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోరాదని అదే విధంగా రెవెన్యూ తో పాటు ఇతర సమస్యలపై అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి స్వాగతించి శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిటి హరికుమార్ , ఆర్ ఐ వీరాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ చంద్ర, మండల సర్వేర్ శ్యామల, రి సర్వే డీటీ లక్ష్మి, విఆర్వోలు రాజన్న,గంగాధర్,సుబ్బారావు, రత్నమ్మ, ప్రభావతి, వీఆర్ఏలు మహేంద్ర, మీ సేవ చంద్ర,మండల సర్వేర్లు నాగేందర్ రెడ్డి, ప్రసాద్, ఫిరోజ్, బావ జాన్, మండల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 9న పిల్లల సమగ్రాభివృద్ధికి నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన మండల టాస్క్ ఫోర్స్ సమావేశంలో 9 వ తేది శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అన్ని కళాశా లలు,పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల లో 1-19 సంవత్సరాలు మధ్య వయస్సుగల పిల్లలు అందరికీ ఉచితంగా నులిపురుగుల నివారణ కొరకు అల్బెండాజోల్ 400 మి.గ్రా మాత్రలు వేస్తారని తప్పకుండా పిల్లలకు వేయించాలని కామనూరు కల్లూరు పీ.హెచ్.సీ వైద్యాధికారులు డా.హనీఫ్ బాబ డా.శివప్రసాద్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి సావిత్రమ్మ మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలలో ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేపించాలని కోరారు. పిల్లల ఆరోగ్య మానసిక అభివృద్ధి కోసం తప్పక డీ వార్మింగ్ మాత్ర లను వేపిం చాలని కోరారు. మండల వ్యాప్తంగా ఇరవై ఐదు వేల మాత్ర లను పంపిణి చేశారు.బుధవారం జరిగినటాస్క్ ఫోర్స్ మీటింగ్‌లోఈఓపీఆర్డీ రామాంజ నేయరెడ్డీ సీహెచ్ఓక్రిష్ణమ్మ సూపర్వైజర్స్ బి.ఏ.వర ప్రసాద్ చంద్రకళ మాధవరెడ్డిఆరోగ్యసిబ్బంది లక్ష్మినారాయణ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలలో బిజెపి బలోపేతం చేయాలి

### మాచనూరు సుబ్బరాయుడు బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్

మైదుకూరు మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలోపేతంపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై నియోజకవర్గ ఎన్నికల కమిటీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ సూచన మేరకు అవగాహన కల్పిస్తున్న పెద్దలుఅలాగే ఈనెల9'10'11 వ తేదీలలో భారతీయ జనతా పార్టీ తలపెట్టిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు ప్రతి ఇంటికివెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేసి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్తకృషిచేయాలనితెలిపారుఈసందర్భంగామైదుకూరుబిజెపి కార్యాల యంలోఈకార్యక్రమంలోపార్టీటీనాయకులుభారతీయజనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాచనూరు సుబ్బరాయుడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి కడప పార్లమెంటు ఇంచార్జ్ బొమ్మల సుబ్బరాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## సంపూర్ణ ఆరోగ్యానికి యోగ దోహదపడుతుంది




**బద్వేల్ మేజర్ న్యూస్ :** బిజముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం 1వ యూనిట్ తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలోస్పెషల్‌క్యాంపుఏడవరోజు ముగింపు కార్యక్రమంలో యోగపై అవగాహన కార్యక్రమాన్ని యూనిట్ సమన్వయకర్త డాక్టర్ ఎమ్. దొరస్వామి నాయక్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఫిజి కల్ డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి యోగపై అవగాహన కల్పించారు. యోగ శారీరక, మానసిక వికాసానికి దోహద పడుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాకాంత్ యోగ మానవ జీవితంలో సంపూర్ణ ఆరోగ్య రక్షణకి దోహదపడు తుందని, నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానవుడు యాంత్రికంగా తయారయ్యాడని, విలాసవంతమైన జీవితం కొరకు డబ్బును సంపాదించాలనే ప్రయత్నంలో భాగంగా చేతులారా ఆరోగ్యాన్ని నాశనంచేసుకుంటున్నాడని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు. అనంతరం స్పెషల్ క్యాంపులో పాల్గొన్న వాలంటీర్లకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటసుబ్బారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.హరి హరనాథ రెడ్డి ,జీవి రాఘవ రెడ్డి ,పాఠశాలఆంగ్ల భాష ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,అధ్యాపకులు జి.శ్రీనివాసులు, సి.హెచ్ .ఈశ్వరయ్య ,ఇ.మహేశ్, జి.ఈశ్వరయ్య ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, వాలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## ఆడుదాం ఆంధ్ర విజేతలను సన్మానించిన మండల కన్వీనర్, జెడ్పీటీసీ,ఎంపీపీ



**వేముల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో నియోజక వర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన మెన్స్ క్రికెట్ ,ఉమెన్స్ కబడ్డీ వేముల మండలం టీమ్ లను బుదవారం ఉదయం వేముల మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో వేముల మండలం కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వేముల ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి ల అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆడుదాం ఆంధ్ర లో వేముల మెన్స్ క్రికెట్ టీమ్ జిల్లా స్థాయి వరకు వెళ్లింది అని, అలాగే ఉమెన్స్ కబడ్డీ టీమ్ రాష్ట్ర స్థాయి కి వెళ్ళింది అని అన్నారు.ఉమెన్స్ కబడ్డీ జట్టు ను ప్రత్యేకం గా అభినందించారు.ముందుగా దుస్స్యలువతో సభ్యులను సన్మానించారు.అనంతరం క్రికెట్ టీమ్‌కి 10 వేలు నగదు బహుమతి నీ ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అందించారు.అలాగే ఉమెన్స్ కబడ్డీ టీమ్‌కి మండలం కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,లు 25 వేలు నగదు బహుమతి నీ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాదుతూ కబడ్డీ టీమ్ రాష్ట్ర స్థాయి లో విజేతగా నిలిచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో కప్ అందుకొని ముఖ్యమంత్రి నియోజక వర్గం వేముల మండలం ను రాష్ట్ర స్థాయి లో గుర్తింపు తీసుక రావాలి అని విజేతగా నిలిస్తే మరింత పెద్ద ఎత్తున సన్మానం చేస్తాం అని అన్నారు.అనంతరం పీఈటీలను కూడా సన్మానించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు ఎంపీటీసీ లు ప్రజా ప్రతినిదులు అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని 19 గ్రామ పంచాయతీల సంబంధించి 2022 - 23 సంబంధించి ఉపాధి హామీ మరియు పంచాయతీరాజ్ హౌసింగ్ ఈ మూడింటికి సంబంధించి ఎన్ ఆర్ జి ఎస్ లో 1334 పనులకు సంబంధించి 8 30 లక్షల అమౌంట్ ఆ పనుల పైన అధికారులు పరిశీలన చేశారు. ఉపాధి హామీ పథకం సంబంధించి 12300 రూపాయలు రికవరీ అయినట్టు అధికారులు బయట పెట్టారు. పంచాయతీరాజ్ సంబంధించి సిమెంట్ డ్రా చేసినట్టు అధికారులు బయటపెట్టారు. దీనికి సంబంధించి 1,90,000 నిర్ధారణ చేసి ఫైండింగ్చేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ పిడి నారతమ్మ, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ యోగాంజనేయరెడ్డి, క్వాలిటీకంట్రోల్ఆఫీసర్విజయ్‌భాస్కర్,ఏపీడిసుబ్బారెడ్డి, ఎంపీపీ అలవలపాడు రమాదేవి, ఎంపీడీవో తేజోస్నా ,వైస్ ఎంపీపీ నిరంజన్ రెడ్డి, వైసిపి నాయకులు మల్లికార్జున్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఏ పి ఓ గంగరాజు, ఉపాదా మీ సిబ్బంది, సోషల్ ఆడిట్ సామాజిక పనికి బృందం, పాల్గొన్నారు




సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి


## ఈ నెల 11తేదీన దళిత సింహగర్జన

### మాజీ ఎంపీ హర్ష కుమార్..

**కడప మేజర్ న్యూస్ :** రాజమండ్రిలో ఈనెల 11వ తేదిన నిర్వహించే దళిత సింహ గర్జన సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని దళిత సింహ గర్జన కడప జిల్లా ఇన్చార్జ్ విజయ్ ఆధ్వర్యంలో కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దళిత సింహ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ హర్షకుమార్ పాల్గొని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ ప్రస్తుత ప్రభుత్వం దళితులకు చెందిన 26 స్కీంలు తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలు దళితులకు సబ్సిడీ కింది లోన్లు ఇవ్వగా, ఈ ప్రభుత్వం ఒక్క లోను కూడా ఇవ్వలేదన్నారు. పభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం చెబుతున్నా వాస్తవానికి పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందన్నారు. వసతి దీవెన, విద్యా దీవెన డిగ్రీ వరకు కుదించారని, దళితులు ఉన్నత విద్యను అభ్యసించకుండా చేస్తున్నారన్నారు. కడప జిల్లాలో కొత్తగా వచ్చిన మెడికల్ కాలేజీ లో సగం సీట్లు అమ్ముకుంటున్నారని, అమ్మ ఒడి పథకానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వాడుకోవడం తగదన్నారు. అంబేద్కర్ విగ్రహం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో నిర్మించలేదన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయితే జీవితం బాగుంటుందని దళితులు భావించారని, తీరా అధికారంలోకి వచ్చాక దళిత వర్గాలు నిరాశ స్పృహలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లాలోని దళిత నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



## జగనన్న ఇంటి స్థలాలలో లబ్ధిదారులందరికీ రిజిస్ట్రేషన్ జరగాలి

### ఆర్డిఓ మధుసూదన్..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కమలాపురం తాసిల్దార్ కార్యాలయంలో పరిశీలించిన కడప ఆర్డీవో మధుసూదన్, జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో లబ్ధిదారులైన ప్రతి ఒక్కరికి ఎటువంటి సమస్యలు లేకుండా రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలని తహశీల్దార్‌సుబ్రమణ్యంనుఆదేశించారు,అలాగేత్వరగారిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలనితెలిపారు.అనంతరంరిజిస్ట్రేషన్‌కోసంవచ్చినలబ్ధిదారులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా ఎలాంటి సమస్యలులేవనిలబ్ధిదారులుతెలిపారు,రెవిన్యూసిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు..



# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా భవిష్యత్తును నిర్దేశించుకోవాలి

### ఘనంగా శ్రీ సాయి చైతన్య కళాశాలలో వీడ్కోలు ఉత్సవాలు




**పులివెందుల మేజర్‌న్యూస్** : విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే విధంగా అడుగులు వేసి నిర్దేశించినటువంటి కాలంలో ప్రణాళికాబద్ధంగా నడుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందులలోని శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫేర్వెల్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ జీవితం అనేది పూల పాన్పు కాదు అని విద్యార్థులు విద్యార్థి దశ నుండే చదువుపై మక్కువ పెంచుకొని ఇష్టంగా చదివి ఎప్పటికప్పుడు ఆధునికతను అందిపుచ్చుకుంటూ అవకాశాలను సద్వినియోగపరచుకొని తల్లిదండ్రుల మరియు అధ్యాపకుల ఆశయాలను సాధించే విధంగా కష్టపడాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కరెస్పాండెంట్ నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైనటువంటి పులివెందుల నుండి మా కళాశాల విద్యార్థులు ఎంబీబీఎస్ ఐఐటి మరియు టాప్ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించి తమ ప్రతిభను నిరూపించుకుని ఇప్పటికే ఉన్నత స్థానాలలో విద్యను అభ్యసిస్తున్నారని వారికి అనుగుణంగానే ఈ సంవత్సరం విద్యార్థులు కూడా అదేవిధంగా రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమాల్లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల డైరెక్టర్ నీరజ కరస్పాండెంట్ నారాయణరెడ్డి ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# జగన్ రెడ్డి..! నిన్ను ఓడించడానికి ప్రజలు సిద్ధం : సుంకర వేణుగోపాల్

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్** : తెలుగుదేశం ప్రభుత్వంలో 75% పూర్తయిన పోలవరం ప్రాజెక్ట్, నీ నాలుగున్నరేళ్ళ పాలనలో కనీసం 1% కూడా మొదలుపెట్టనందుకు రాష్ట్రప్రజలు నిన్ను ఓడించడానికి సిద్ధం. అమరావతినే రాజధాని అని, అక్కడే నా నివాసమని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల నాటకానికి తెరలేపి కనీసం ఒక్క రాజధాని కూడా లేని రాష్ట్రాన్ని చేసినందుకు రాష్ట్రప్రజలు నిన్ను ఓడించడానికి సిద్ధంగా వున్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తెస్తానని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చి ఆ ఊసే ఎత్తకుండా ఐదేళ్ళ కాలం గడిపిన నిన్ను ఓడించడానికి రాష్ట్రప్రజలు సిద్ధం. అధికారంలోకి వచ్చినవెంటనే ప్రతి సంవత్సరం జనవరినెలలో జాబ్ క్యాలెండర్ ఇస్తానని



నిరుద్యోగయువతకు ఆశజూపి గత ఐదేళ్ళగా వారి నోట్లో మట్టికొట్టిననిన్ను ఓడించడానికి మన రాష్ట్రయువత సిద్ధంగా వున్నారు .కుటుంబంలోని చదువు కునే పిల్లలందరికీ అమ్మఒడి 15000 ఇస్తామని నమ్మబలికి తీరాఅధికారంలోకి వచ్చాక ఒక్కరికేయిస్తూ అది కూడా కోతపెట్టి 1000 మాత్రమే అరకొరగా వేస్తున్న నిన్ను ఓడించడానికి ఆతల్లులు సిద్ధంగా వున్నారు. కరెంట్‌ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యవసరసరుకుల ధరలు విపరీతంగాపెంచి ప్రజలను జలగలాగా పీలుస్తున్న జలగమోహనరెడ్డీ నిన్నుఓడించడానికి రాష్ట్రప్రజలంతాసిద్ధంగా వున్నారు. మద్యపాననిషేధం పేరువాడుకునిచెత్తచెత్తబ్రాండ్లతో ప్రజల ఆరోగ్యంపాడు చేయడమే కాకుండాఅదే మద్యం ద్వారా అప్పులు కుప్పలుగా తెచ్చి, ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ అప్పును పదిలక్షల కోట్లకు పెంచి ప్రజల నెత్తిన భారం వేసినందుకునిన్ను ఓడిం చడానికి రాష్ట్రప్రజలు సిద్ధంగా వున్నారనిదుయ్యబట్టిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీబిసిసెల్‌రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్యసాయిసుబ్బరాజు, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిఐకి వినతిపత్రం అందించిన ఎంపీజే సభ్యులు...

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** : స్థానిక ఎంపీజే సభ్యులు పట్టణ ట్రాఫిక్ సిఐ యుగంధర్‌కి వినతి పత్రం అందజేసిన సందర్భంగా పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా మాట్లాడుతూ పట్టణంలో ఆటో డ్రైవర్లు, ఆటోలను అడ్డదిడ్డంగా నడుపుచున్నారు. రోడ్లపై అకస్మాత్తుగా ఆపుచున్నారు. ఇందువల్ల పాదచారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, చాల ఇబ్బందులకు గురి అవుచున్నారు. నగరాల నుండి వచ్చు బస్సులను, ఆటో వారు చుట్టుముట్టుతున్నారు. గమ్యం చేరుకున్న ప్రయాణికులు ఇబ్బంది పడు చున్నారు. కావున తమరు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరడం అయినది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రవి, సభ్యులు రఫి, అల్లాహ్ బకష్, తదితరులు పాల్గొన్నారు.




# పలువురికి రెడ్యం పరామర్శ..

### సంగటి దేవా( దేవన్న) కుటుంబ సభ్యులకు రెడ్యం పరామర్శ - మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరిన రెడ్యం



**మైదుకూరు మేజర్‌న్యూస్** : 1). ఖాజీపేట మండలం, పుల్లూరు పంచాయతీ పాత పుల్లూరు మాల వాడకు చెందిన మహా జన రాజ్యం పార్టీ జాతీయ అధ్యక్షులు, కడప నగరానికి చెందిన మా ఆప్తు మిత్రుడు సంగటి మనోహర్ సోదరుడు సంగటి దేవా, (దేవన్న 55 సం) ఆకస్మికంగా సోమవారం మృతి చెందారు.తాను అందుబాటులో లేనందుకు బుధవారం వారి సోదరుడు సంగటి మనోహర్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ..మంచి మనిషి నిగర్వి దేవన్న మృతి అత్యంత బాధ కరం, దురదృష్టకరం అని వ్యాఖ్యానిస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.2). ఖాజీపేట మండలం, మిడుతూరు పంచాయతీ మాదిగ వాడకు చెందిన తప్పెట జయరాజు గుండె జబ్బుతో కడప నగరం లోని హొలీస్టిక్ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలిసిన రెడ్యం బుధవారం ఆసుపత్రి లో తప్పెట జయ రాజ్ ను పరామర్శించి సంబదించిన వైద్యులు డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డితో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కోరారు. త్వరితగతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్షించారు.3). ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామానికి చెందిన మా





ఆప్తుడు తొర్రివేముల బాలయ్య సతీమణి శ్రీమతి తొర్రివేముల గురమ్మ అనారోగ్యం తో మైదుకూరు లోని మానస నర్సింగ్ హెూమ్ లో చేరారు. ఈ విషయం తెలిసి బుధవారం రెడ్యంఆసుపత్రి కి వెళ్లి గురమ్మ ను పరామర్శించి సంబందించిత వైద్యురాలు డాక్టర్ లక్ష్మి పార్వతి తో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. త్వరిత గతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీ పాస్టర్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ జోసఫ్, దళిత యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ కమ్మా నరసింహులు, ఇట్టేం అంకాల్ యాదవ్, సారు కోళ్ల రమణ యాదవ్, జంపన గంగిరెడ్డి,సంగటి యువరాజ్,కొర్రపాటి దేవ భక్తుడు, మోట కట్ల శిలార్, సంగటి జయరాజు, పలువురు నేతలు, వారి కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన టీడీపీ నాయకులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులపైన వైఎస్సార్సీపీ నాయకులు తీవ్ర అసభ్య పదజాలంతో దూషించడంతో పోలీస్ స్టేషనులో కేసు పెట్టడానికి వెళితే తిరిగి తెలుగుదేశం పార్టీ నాయకులపైనే అక్రమ కేసులు బనాయించడం జరిగింది.సదరు కేసు విషయమై మదనపల్లె కోర్టు వాయిదాకు బుధవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొర స్వామి నాయుడు,నియోజకవర్గ మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులపై కేసులు బనాయించడం,వేధించడం పరిపాటిగా మారిపోయిందన్నారు.వైకాపా అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు.త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.



# సీనియర్ సిటిజన్లకు రైల్వే ప్రయాణంలో రాయితీ కల్పించాలి

### - రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కు సీనియర్ సిటిజన్ల విజ్ఞప్తి

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : సీనియర్ సిటిజన్లకు రైల్వే ప్రయాణంలో రాయితీ ఇవ్వాలని కేంద్ర రైల్వే మంత్రికి అశ్విని వైష్ణవ్ కు ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా స్టేట్ ప్రెసిడెంట్ నారాయణ మూర్తి,సెక్రటరీ జనరల్ రామచంద్ర రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణలు మాట్లాడుతూ కేంద్ర మంత్రికి విజ్ఞాపన పత్రం పంపడం జరిగిందన్నారు.దీనిపై సీనియర్ సిటిజన్స్ తరపున ఎన్.ముని గోపాల కృష్ణ స్పందిస్తూ ఇంతకు మునుపు రైల్వే రాయితి వున్న దానిని కోవిడ్ -19 పాండమిక్ సందర్భములో తాత్కాలికముగా రద్దు చేశారు.భారతదేశ పౌరులుగా,60 సంవత్సరములు దాటిన సీనియర్ సిటిజన్స్ 11 శాతం భారత జనాభాలో వున్నామని వెల్లడించారు. 17 శాతం జనాభాలో ఓటర్లుగా వున్నామన్నారు. కోవిడ్‌సమ యములో ఎక్కువగా సీనియర్ సిటిజన్స్ చనిపో యారని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ సిటిజన్స్ మనోభావాలు దెబ్బ తీయ కుండా 17 కోట్లమందిభారతీయసీనియర్ సిటిజన్లకు రైల్వేరాయితీని ఇవ్వమని డిమాండు చేస్తున్నట్లు విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా వున్న సమయములో సీనియర్ సిటిజన్లకు) ఆర్టీసీ బస్సు లలో రాయితీ కల్పించారు.ఆయనసీనియర్‌సిటీజన్స్ హృదయా లలో చిరస్థాయిగా వున్నారన్నారు. రైల్వేమంత్రి కూడా



రైల్వేలోరాయితికల్పించిన17 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు అండగా నిలిచిన వారవుతారని తెలిపారు.మీకుసీనియర్‌సిటీజన్స్‌సహాయ, సహకారము కావాలంటే రైల్వే రాయితీ కల్పించాలని కోరారు.

# డబ్బు సంచులొస్తున్నాయ్..మంచి తరుణం.. మించిన దొరకదు నగదు

## – మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దేవగుడి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ఎన్నికలు సమీపించే వేళ జమ్మలమడుగు నియోజకవర్గంలో డబ్బు సంచులతో వైసిపి నాయకులు హల్చల్ చేస్తున్నారని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీఎమ్మెల్సీ నారాయణరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం రోజులుగా పులివెందులలో మొదలైన ఈ డబ్బు పంపకం ఇప్పుడిప్పుడేజమ్మలమడుగుకు పాకింది. గత వారం రోజుల లోపే దాదాపు రూ.3 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. రోజు రోజుకు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి సారథ్యంలో తెలుగుదేశం పార్టీ బలపడి గెలుపు వైపు ఉరకలు వేస్తుంటే నియోజక వర్గంలో వైసిపి ప్రభుత్వం ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమంగానీ రెండుసార్లు శంకుస్థాపనలు చేసిన స్టీల్ ప్లాంట్ పనులుగానీ ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోగా అటు గండికోట ముంపు బాధితుల, రాజోలి బాధితుల,స్టీల్ ప్లాంట్ కోసం భూములు కోల్పోయిన బాధితుల బాధలు తీర్చలేదని ఎద్దేవా చేశారు. ఇటునియోజక వర్గంలో అభివృద్ధి జరగక, అటు వైసిపి పార్టీని అధికారం లోకి తెచ్చిన నాయకుల, కార్యకర్తల బాధలుపట్టించుకోక ఆఫీసుల దగ్గర, అధికారుల దగ్గర కనీస గౌరవం లేక నిండా మునిగిన నాయకులు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తుంటే దోచుకున్న డబ్బు బయటకు తీస్తున్నారు. గ్రామ నాయకులను తృప్తి పరచడానికి రూ. ఐదు, పది, ఇరవై, ముప్పై లక్షల వరకు డబ్బుల బస్తాలను పప్పులు, బెల్లంలా రాత్రిపూట ఒకరికి తెలియ కుండా మరొకరికి పంచుతున్నారు. నాయకులు కాంట్రాక్టులను దోచు కుంటున్న ఎమ్మెల్యే సిఖా పేరు పెట్టుకుని సొంత టిప్పర్లతో ఇసుక, సొంత ట్యాంకర్లతో బూడిద అక్రమంగా తోలుకుంటూ కోట్లాది రూపాయలు దోచుకుంటూ మరియు సిమెంట్ ఫ్యాక్టరీల దగ్గర, సోలార్ ఫ్యాక్టరీ దగ్గర, ముద్దనూరు సిలికాన్ వారిని బెదిరించి వసూలు చేసిన సొమ్ములు చాలక అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,సబ్స్టేషన్లో చిన్నపాటి ఉద్యోగాలను సైతం అమ్ముకుని అక్రమంగా సంపాదించిన డబ్బు కూడా సరిపోక సొంత పార్టీ వాళ్లకు ఇచ్చే మార్కెట్ యార్డ్ పదవులు,మునిసిపల్ కౌన్సిలర్ పదవులు, సర్పంచి పదవులు, ఇలా అన్ని రకాల పదవులు అమ్ముకుని దోచుకున్న సొత్తుతో వేలకోట్ల ఆదాయం ఎమ్మెల్యే తన ఖాతాలో వేసుకున్నాడని మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి తెలిపారు. ఆయనకు పట్టం కట్టిన, ఆయనకు అండగా నిలబడిన గ్రామ నాయకులు ఎలా బతుకుతున్నారో కూడా ఈయనకు పట్టలేదని, ఏ కార్యకర్తను పట్టించుకున్న పాపాన పోలేదని,ఇప్పుడు ఓడిపోతానన్న భయంతో లక్షల రూపాయలు పప్పులు బెల్లంలా పంచుతున్నాడు. నాయకులకు డబ్బుల సంచులు, ఓటర్లకు ఓటుకు రూ.5000 పంచి గెలుస్తానని విర్రవీగుతున్నాడు. ఓదార్పు యాత్ర,షర్మిలమ్మ పాదయాత్ర,ఉప ఎన్నికలు, ప్లీనరీ సమావేశాలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, మీటింగులు, మండల, సర్పంచ్ ఎన్నికలు, జగన్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు సైతం చిన్న కార్యకర్తలు వేలల్లో, పెద్ద కార్యకర్తలు లక్షలు కోట్ల రూపాయలు పోగొట్టుకుని నష్టపోయి దిక్కులు చూస్తున్నా ఎన్నికల సమయం వచ్చేసరికి కళ్లకు కనబడు తున్నారా అని తెలిపారు. దోచుకున్నడబ్బంతా ఇప్పుడు పంచుతున్నాడు అంటే దానికి ఏకైక కారణం భూపేష్ రెడ్డికి ప్రజల్లో పెరుగు తున్న ఆదరణ. దోచుకున్న ప్రజల సొత్తు వేలకోట్లలో ఉంటే ఇప్పుడు పంచేది ఎంత? కడవ నీళ్లలో చెంచా అంతా...అది ఆయన సొమ్ము అయితే కాదు కదా! ప్రజల సొమ్మే,మీ దగ్గర దోచుకున్నదే. కాబట్టినిశ్చింతగా ఆయన ఇచ్చే సొమ్ముతీసుకుని ఈ ఐదు ఏళ్ళు ఎమ్మెల్యే వలన మీరు పడిన బాధలు మరిచి పోవద్దు. మీ సొమ్మే మీరు ఆనందంగా తీసుకోండి,వీలైతే అంతకు అంత కక్కించండి. ఈ ఐదేళ్లు మిమ్మల్ని పెట్టిన అవమానాలకు,కష్టాలకు బుద్ధి చెప్పండి అని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాజారెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు

## – ఆ పార్టీ సీనియర్ నాయకులు బుక్యా రాజశేఖర్ నాయక్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసినట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు బుక్యారాజశేఖర్‌నాయక్ పేర్కొన్నారు.త్వరలోరాష్ట్రంలోజరుగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండిఅధిష్టానందరఖాస్తులుస్వీకరిస్తోంది.ఈ నేపథ్యంలో మదన పల్లి పట్టణానికి చెందిన బుక్యా రాజశేఖర్ నాయక్ బుధవారం విజయ వాడలోని ఆంధ్ర రత్నభవన్‌నందు తన దరఖాస్తును సమర్పించారు.ఈ సందర్భంగా రాజ శేఖర్ నాయక్‌మాట్లాడుతూతనకుకాంగ్రెస్‌పార్టీఅంటేఎంతో అభిమా నమన్నారు. ఇప్పటికే మదనపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాల్లో చురు కుగాపాల్గొంటున్నట్లుతెలిపారు.తనకుఓ అవకాశం కల్పించాలని ఆయన అధి ష్టానానికివిజ్ఞప్తిచేశారు.అటుదేశంలోరాహుల్‌గాంధీ,రాష్ట్రంలోవై.ఎస్.షర్మిల నేతృత్వంలోకాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు

# ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి మార్గం చూపాలి

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి .రమణ

మైదుకూరు మేజర్ న్యూస్ : మైదుకూరు మున్సిపల్ పరిధిలోని ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి అవకాశం ఉన్న చర్యలు చేపట్టకుండా మున్సిపల్ అధికారులు ,పాలకులు కాలయాపన చేస్తున్నారని ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి రమణ అన్నారు.గత పది రోజులుగా మైదుకూరు పట్టణ పరిధిలోని తాగునీటి బోర్లలో నీటి శాతం తగ్గి ప్రజలకు సరిగా నీరు అందడం లేదని ఈ సమస్య పరిష్కారానికి గతంలో మైదుకూరు ఎర్ర చెరువుకు మైదుకూరు మండలంలోని ఏకర్ల పాలెం దగ్గర ఉన్న తెలుగు ప్రాజెక్టు డ్యాం నుండి చెరువుకు నీటి నింపడం వల్ల బోర్లలో నీటి శాతం పెరిగి సమస్య పరిష్కారం అయ్యేది. ఈ సంవత్సరం ఇప్పటికి కూడా చెరువుకు నీటిని నింపే కార్యక్రమానికిపాలకులు ,అధికారులు చర్యలు చేపట్టకుండా కాలయాపన చేయడం పట్టణ పరిధిలోని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదని ఇప్పటికైనా ఎర్రచెరువుకు నీటిని నింపే చర్యలు ఈనెల 11వ తేదీ లోపల చేపట్టక పోతే ఈనెల 12వ తేదీన మైదుకూరు మున్సిపల్ కార్యాలయన్ని రైతు సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణ ప్రజలను కలుపుకొని ముట్టడిస్తామని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి .రమణ, పట్టణ నాయకులు శ్రీనివాసులు, పుష్ప రాజులతో కలిసి మైదుకూరు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వినతి పత్రం సమర్పించడం జరిగింది.



# గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేసిన అల్లం శ్రీనివాసులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల గ్రంథాలయానికి సైకాలజీ స్టేట్ ఫెమ్ అయిన అల్లం. శ్రీనివాస్ గ్రంథాలయం లో పాఠకుల సంఖ్య పెరగడం చూసి విద్యార్థి, విద్యార్థినిలకు పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు వితరణ చేశారు. అలాగే డీఎస్సీ, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకి ఉపయోగపడే సైకాలజీ, జనరల్ స్టడీస్ మెటీరియల్ ను కూడా గ్రంథాలయానికి వితరణగా అందజేశారు. ఇంకా ఏదైన ఉపయోగపడే పుస్తకాలు ఉన్నను వితరణగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలియజేసారు. అల్లం శ్రీనివాస్ కు గ్రంథాలయ అధికారి ఆఫ్రిది ధన్యవాదములు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జె వి వి జిల్లా కార్య వర్గ సభ్యులు ఖాసీంవల్లి పాఠకులు రంగనాయకులు, యస్విత తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశంలో ప్రత్యేక హోదా కడప జిల్లా ఉక్కు పరిశ్రమపై మాట్లాడాలి

## కడప ఉక్కు ఆంధ్రుల హక్కు...డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

**బద్వేల్ మేజర్ న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బిజెపి ప్రభుత్వం పై ఆంధ్ర రాష్ట్ర విభజన హామీలను రాష్ట్రానికి ప్రత్యేక హోదా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమపై ఏపీ ఎంపీలు బిజెపిని గట్టిగా నిలదీసి రాష్ట్రానికి రావాల్సిన సాధించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు బుధవారం బద్వేల్ పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి బాల గురయ్యా మండల నాయకులు సురేష్ లతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్న రాష్ట్రానికి సంబంధించి నటువంటి విభజన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ విశాఖపట్నం రైల్వే జోన్ రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ లాంటి హామీలు అమలు చేయడంలో బిజెపి విఫలమైందన్నారు మొన్న బడ్జెట్ సమావేశాల్లో అయినా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు గడిచిన ప్రతి పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఆశించిన ఆంధ్రుడికి ప్రతిసారి మోసం జరుగుతూనే ఉంది అన్నారు హోదా వస్తే పరిశ్రమలు వస్తాయి రాయితీలు ఇతర సౌకర్యాలు అన్ని లభిస్తాయని అన్నారు కానీ బిజెపి నాయకులు ఇచ్చిన హామీని మరిచి హోదా మునిగిన అధ్యాయమని నక్కజిత్తు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు అది ముగిసిన అధ్యాయం కాదని నిత్య సంజీవిని అన్నారు కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అని ముగ్గురు మంత్రులు మారితే మూడు శిలాఫలకాలు పడిన ఏకైక పరిశ్రమ కడప ఉక్కు కే దక్కింది అన్నారు శిలాఫలకాలు వేసినంత త్వరగా పరిశ్రమ ఏర్పాటులో పాలకులకు చిత్తశుద్ధి లేదు అన్నారు కడప ఉక్కు వస్తే వెనకబడిన రాయలసీమకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు కానీ కేంద్రంలోని బిజెపి ఫీజుబులిటీ పేరుతో ఉక్కు పరిశ్రమను అడ్డుకుంటుందన్నారు వెనుకబడిన రాయలసీమకు బుందేల?ండ్ తరహా ప్యాకేజీ ఏమైంది అన్నారు పార్లమెంటులో ఇంత అన్యాయం జరుగుతున్న రాష్ట్రంలోని వైయస్సార్ టిడిపి పార్టీలు ఎంపీలు కేంద్రంతో కొట్లాడకుండా నిలదీయకుండా సిగ్గు లేకుండా రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారన్నారు బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రానికి ఇంత అన్యాయం జరిగితే ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు ఇద్దరు బిజెపిపై ఒక ఖండన కూడా చేయకపోవడం ఘోరం అన్నారు బిజెపితో రహస్య మైత్రి ఇదే అన్నారు బయట ప్రజలను మోసం చేస్తున్నారు రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు పెట్టిన పార్టీలకు రాబోవు ఎన్నికలలో ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారన్నారు ఎప్పటికైనా ఏపీ ఎంపీలు కేంద్రంపై పోరాటం చేసి రాష్ట్రానికి ప్రత్యేక హోదా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం అవసరమైతే తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజలు విద్యార్థులు మేధావులు యువకులు అందరితో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు



# జన్మదిన సందర్భంగా అంధులకు విరాళం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ ధరణివిద్యా నికేతన్ విద్యాసంస్థ ప్రధానోపధ్యాయులు సుకుమార్ జన్మదిన సందర్భంగా బుధవారం ఆయన మంచి సహృదయంతో మనస్సును గొప్పగా చాటుకున్నారు. ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని అంధుల కోసం 70వేలు రూపాయలు నగదును ఎంఈఓ-2 సుందర్ బాబుకు విరాళంగా అందజేశారు. అనంతరం జన్మదిన వేడుకల్లో భాగంగా ముందుగా పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు, స్వీట్లు పంచిపెట్టారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుందర్ బాబు తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థునీ విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.



# ముగిసిన కోటిరెడ్డి కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్



## వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** రామనపల్లె గ్రామంలో కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల స్పెషల్ క్యాంపు ముగింపు కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించి ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లందరికీ సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. ప్రత్యేక శిబిరంలోని ఏడవ రోజు ఓటు నమోదు అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వయోజనులైన ప్రజలందరూ ఓటు హక్కును కలిగి ఉండాలని తమ ఓటును నమోదు చేసుకోవాలని ఓటు హక్కు కలిగిన వారంతా ఎన్నికలలో తమ ఓటు హక్కును ఉపయోగించి సరైన నాయకులను ఎన్నుకోవాలని. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం లాంటిదని కావున ప్రజలంతా తమ ఓటును నమోదు చేసుకొని ఉపయోగించుకోవాలని తెలియ జేయడం జరిగింది.ఓటు నమోదు అవగాహన కార్యక్రమం అనంతరము గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిబిరం యొక్క ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం నుండి ప్రముఖ శాస్త్రవేత్త,అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ ప్రశాంతి అతిధిగా విచ్చేసి వాలంటీర్లకు సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతతో పాటు సమాజ సేవలో పాలుపంచుకోవడం చాలా గొప్ప విషయమని సేవ ద్వారా మాత్రమే మనిషికి నిజమైన ఆనందం లభిస్తుందని ఇలాంటి అవకాశం ఎన్ఎస్ఎస్ ద్వారా రావడం విద్యార్థులకు ఒక గొప్ప అవకాశమన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన ఉమామహేశ్వరి ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు వారి భవిష్యత్తు యొక్క దిశా నిర్దేశం చేశారు.కోటి రెడ్డి కళాశాల ఎన్ఎస్ఎస్ సేవలు అందించడానికి రామణపల్లి గ్రామాన్ని ఎంచుకోవడం అందులో భాగంగా తమ పాఠశాలను సందర్శించడం తమకు నిజమైన ఆనందమని తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కూడా ఈ కళాశాల జాతీయసేవాసమితిద్వారాసేవా గుణము అలవర్చుకోవడానికిఒకమంచిఅవకాశమని తెలియ జేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ గురు మోహన్‌రెడ్డి,గ్రామ పెద్దలు రఘునాథ రెడ్డి,స్వరూపా రాణి,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడండి

## ఆర్టీసీ ఏరియా హాస్పిటల్‌లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..



**కడప మేజర్‌న్యూస్ :** మనమిచ్చే రక్తం మరొకరి ప్రాణం కాపాడు తుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కడప స్పెషల్ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి అన్నారు, ఇండియన్ రేడ్ క్రాస్ సొసైటీ కడప వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రవాణా సంస్థ ప్రాంతీయ కార్యా లయం కడప వారు 9 వతేదీ శుక్రవారం మెగా రక్త దాన కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని కడప స్పెషల్ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి అన్నారు, ప్రాంతీయ కార్యాలయంకు చెందిన ఏడు డిపోలకు చెందిన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఆదేశిం చారు, ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి తోటి మానవుని మీద ప్రేమతో రక్త దానం చేయు వారు మానవులలో మహనీయులు అన్నారు, ప్రస్తుత పరిస్థితులు లో ప్రతి 8 మంది రోగులలో ఒకరికీ రక్తం ఆవశ్యకత ఉంటుంది అని తెలిపారు, ప్రాణధారమైన రక్తం సమయానికి సమకూరకపోతే రోగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు, ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ రక్త దానం చేయుటకు ముందుకు రావాలని పేర్కొన్నారు, మీరు ఇచ్చే రక్తం తిరిగి 2,3 వారాలలో మీకు తిరిగి వృద్ధి చెందుతుందన్నారు, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ కడప వారు పేదలకు అందుబాటులో రక్తం సంఫరా చేస్తున్నారు అన్నారు, అంతేకాక తలసీమియా, వ్యాధి గ్రస్తులకు ఉచితంగా రక్తం అందిస్తున్నారు. రక్త దానం చేసేవారికి రోగానిరోధక శక్తి పెరిగి చాలా వ్యాధులకు దూరంగా ఉండటం జరుగుతుందన్నారు, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని కోరారు..

# అభివృద్ధికి నోచుకోని మైలవరం జలాశయం

## మైలవరం జలాశయం పైన ఉన్న కూలిపోయిన ప్రహరి గోడలను నిర్మించాలని : సీఐటీయూ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గంలోని మైలవరం జలాశయం వద్ద ప్రహరి గోడలను విద్యుత్ స్తంభాలను, కట్టడాలను సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి.విజయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏపీ టూరిజం అని ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం గండికోట గాని మైలవరం జలాశయం గాని ఏమాత్రం కూడా అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుందని తెలుస్తుంది గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఏమాత్రం అభివృద్ధిపై ధ్యాస పెట్టండి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మైలవరం జలాశయానికి నిధులు కేటయించాలని డిమాండ్ చేశారు. ఈ మైలవరం జలాశయం ఎంతోమంది పర్యాటకులు గాని అలాగే చుట్టుపక్కల ఉన్నటువంటి సందర్శకులు కోసం చాలామంది ఇక్కడికి వస్తుంటారు. అలాగే చాలా వరకు మత్స్యకారులు కూడా ఇదే వంతెనపైన రాత్రి సమయంలో ఎక్కువగా ప్రయాణం చేస్తుంటారు కానీ ఇక్కడ ఈ వంతెనపై ఎలాంటి మరమ్మత్తులు చేపట్టలేదని స్పష్టంగా తెలుస్తుంది చాలావరకు ఇరు వైపులా ఉన్నటువంటి ప్రహరీ గోడ 100, 200 మీటర్ల వరకు అక్కడక్కడ కృంగిపోయి పడిపోయిన పరిస్థితులు చాలా వరకు కనిపిస్తు న్నాయి. అంతే కాకుండా ఈ వంతెన చుట్టూ విద్యుత్ స్తంభాలను కూడా విరిగిపోయాయి. ముఖ్యంగా ఇక్కడ ఉన్నటువంటి ఎఇ గతంలో నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు ఇంతవరకు నిధులకు సంబంధించి పనులు ఎక్కడ జరిగాయో తెలియలేదన్నారు. అంతేకాకుండా ఈ విద్యుత్ లైట్లు లేకపోవడం వల్ల చాలా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి రాత్రి సమయంలో ఇసుక ట్రాక్టర్లు గాని అలాగేఎవరైనాఆత్మహత్యప్రయత్నాలు గాని కనిపెట్ట లేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ఆనకట్ట పక్కనే ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారులు కూడా ధ్వంసం అయిపోయాయి. అలాగే చెక్ పోస్ట్ నుంచి మ్యూజియం వరకు రోడ్డును అనేక కారణాల వల్ల రోడ్డు ను తవ్వి నీటి పైపులను ఏర్పాటు చేసి అలాగే పూడ్చడం జరిగిందని తెలిపారు. తద్వారా రోడ్ అంతాగుంతలమయంఅయ్యిందని అన్నారు. కావున ఈ జలాశయం వంతెనపైన అలాగే మ్యూజియానికి



వెళ్లేరహదారిని నిర్మించి ఆపై కట్ట పైన ఉన్నటువంటి రోడ్డుక్కు మరమ్మతులు చేసి విద్యుత్ స్తంభాలను లైట్లు వెలిగించాలని డిమాండ్ చేశారు. ఈవిధంగా చేస్తే ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎందుకంటే అక్రమంగా ఇసుక తరలింపులుగాని ఎవరైనా రాత్రి సమ యంలో అగ్రైత్యాలకుపాల్పడకుండాఉండేందుకుగాని కాపాడుకోవచ్చునితెలిపారు. కావున వెంటనే గతంలో ఫండ్స్ రిలీజ్ అయినటువంటి బడ్జెట్ ను ఏ అభివృద్ధికి ఉపయోగించారుప్రజలకుతెలపాలని విజ్ఞప్తి చేశారు. కావున ఉన్నత అధికారులు వీటి పైన చొరవ చూపి చర్యలుతీసుకోవాలనిడిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆదాము, అబ్రహం ,నరేంద్రరవిరావు ,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# జగతికి జనని లూర్దుమాత

## అంగరంగ వైభవంగా నవదిన పూజ ప్రార్థనలు

## ఫాదర్ కాసు జోజి రెడ్డి, ఫాదర్ మోసెస్..



**కడప మేజర్ న్యూస్ :** జగతికి జనని లూర్దుమాత, లూర్దుమాత నవదిన ఉత్సవాలలో విరివిగా పాల్గొని తల్లి దీవెనలు పొంది క్రీస్తుకు సాక్షిగా నిలవాలని, ఉరుటూరు విచారణ గురువులు రెవ ఫాదర్ కాసు జోజి రెడ్డి కోరారు. స్థానిక మరియాపురం నందు బుధవారం లూర్దుమాత తిరుణాల మహోత్సవం ఆరవ రోజు, ఎర్రగుంట్ల విచారణ గురువులు రెవ ఫాదర్ ఇట్టా మోసెస్ దివ్యబలి పూజను సమర్పించగా, కాసు జోజి రెడ్డి లూర్దుమాత సందేశాన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదీన జగమంతా లూర్దుమాత మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని భూమండలమంతా మరియ తల్లిని స్తుతిస్తున్నారని ఆమె జగతికి జనని అని ఆయన కొనియాడారు. పాప కలంకములేని నిష్కలంకమైన లూర్దుమాతను స్మరించడం ఆరాధించడం ద్వారా మనకు శాంతి సమాధానం రక్షణ చేకూరుతుందని కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ లూర్దుమాత సన్నిధిచేరి తల్లిని ఆరాధించాలని ఆయన తెలిపారు. పూజ ప్రారంభంలో మరియదళ సభ్యులు ప్రత్యేకంగా లూర్దుమాత తేరును అలంకరించి మరియాపురం పురవీధుల గుండా జపాలను జపిస్తూ ప్రదర్శించారు, పాటలు, తేరు, పీఠం అలంకరణ మౌలిక సంఘ సభ్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రెవ ఫాదర్ బిరుసు రాజా, సహాయ గురువు ఫా అరుణ్, ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎండి ప్రసాద్ రావు, పులివెందుల విచారణ గురువులు ఫాదర్ ప్రకాష్, రెవరెండ్ ఫాదర్ బేర్నాల్డ్ (జర్మనీ), చైతన్య, చిన్నప్ప, అనిల్, ఆరోగ్యమాత, జెఎంజె, క్రీస్తు జ్యోతి సిస్టర్స్ మరియాపురం గ్రామస్తులు చర్చి పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు..



# రొక్కం రాధాకృష్ణ జ్ఞాపకార్థం అన్నదానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రొక్కం రాధాకృష్ణ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో షిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి,చక్రపాణి, టూటౌన్ రైటర్ రామ్మూర్తిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొక్కం రాధాకృష్ణ స్వర్గస్తులై రెండు సంవత్సరాలు పూర్తయిందని ఆయన వర్ధంతి రోజున వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇందులో భాగంగా ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగుల సహాయకులు ,ప్రజలకు అన్నదానం నిర్వహించడం జరిగిందని,ఇందులో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు.భవిష్యత్తులో రొక్కం కుటుంబ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు షిర్డ్స్ సంస్థ హేమ శేఖర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



## ఎస్ ఐ ను కలిసిన జనసేన నాయకులు జనసేన పార్టీ గాలివీడు మండల అధ్యక్షులు గేట్ బాబ్జి



**గాలివీడు మేజర్ న్యూస్ :** గాలివీడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకట ప్రసాద్‌నిజనసేనపార్టీ గాలివీడు మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు గేట్ బాబ్జి మర్యాద పూర్వకంగా శాలువాతో కలిశారు. అలాగే అతని వెంట సిమెంట్‌సుదర్శన్‌అమీర్‌భాషషాకీర్‌భాషమల్లికార్జుననాయుడు లు పాల్గొన్నారు

## ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకురాలు షమీమ్ అస్లాం

- ఘనంగా సన్మానించిన పలు పార్టీల నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకురాలు జి.షమీమ్ అస్లాం అని వివిధ పార్టీల నాయకులు కితాబునిచ్చారు.ఏపీ ఎండీసి ఛైర్మనుగా రెండోసారి నియమితులైన జి.షమీమ్ అస్లాంను వారు మంగళవారం రాత్రి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గం కన్వీనర్ కోన భాస్కర్,సీపీఐ నాయకులు టి.కృష్ణప్ప,సాంబశివ,వైకాపా ఎస్సీ సెల్ జిల్లా జాయింట్ సెక్రటరీ రెడ్డిశేఖర్,బీజేపీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్ర నాయక్,వైసీపీ నాయకులు జయ భరత్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసంపాటుపడే నాయకురాలు షమీమ్ అస్లాం అని,ఆమె సమర్థతను గుర్తించి వైకాపా అధిష్టానం రెండోసారి ఆమెను ఏపీ ఎండీసి ఛైర్ పర్సనుగా నియమించడం శుభ పరిణామమన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే ఆమె భవిష్యత్తులోమరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

## బిజెపితోనే ప్రజల అభివృద్ధి

ప్రతి ఇంటికి బిజెపి కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ గుత్తిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..




మాట్లాడుతున్న గుత్తిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** ప్రపంచం అంత మన దేశం వైపు చూసేలా దేశ అభివృద్ధి జరుగుతుందని బిజెపి అధికారంలో ఉంటే మన దేశం అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతుందని కమలాపురం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ గుత్తిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు, ప్రతి ఇంటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బుధవారం కమలాపురం పరిధిలో పర్యటించిన నియోజకవర్గ, బిజెపి మండల నాయకులు, ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్నందున ప్రధానమంత్రి నరేంద్రమోడీతోమనదేశంఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు, ప్రతి రాష్ట్రం అభివృద్ధి బాటలో నడచాలన్నదేబిజెపి యొక్క లక్ష్యం అని, రాష్ట్రంలో ఒకసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలు మరవద్దని పేర్కొన్నారు, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకివస్తే అంతా అభివృద్ధి బాటలో రాష్ట్రంనడుస్తుందనిఅన్నారు,కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గకోకన్వీనర్ భరత్, చింతకొమ్మదిన్నె, వల్లూరు, వీరప్పనాయన పల్లి, చెన్నూరు మండలాలబీజేపీఅధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు..



ఇంటింటికి వెళ్తున్న బిజెపి నాయకులు

## ఎన్నికల ముందే నోటిఫికేషన్లు గుర్తొస్తాయా : ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందే నోటిఫికేషన్లు గుర్తొస్తాయా అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తానంటూ ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేయడానికే ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయకుండా ఇప్పుడు చాలీచాలని పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం బాధాకరమన్నారు. మన రాష్ట్రంలో43 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని పార్లమెంటులో కేంద్ర మంత్రి ప్రకటించగా, మన సర్కారు మాత్రం 117 అనే జీవోను తెరపైకి తెచ్చి ఉపాధ్యాయ ఖాళీలను లేకుండా చేసి ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులపై అదనపు భారాన్ని వేశారని చెప్పారు. ప్రస్తుతం కేవలం 6 వేల ఖాళీలను మాత్రమే భర్తీ చేస్తూ అన్యాయం చేశారన్నారు. ఈ నోటిఫికేషన్ లో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలో ఎస్జీటి పోస్టు లు సున్నా గా చూపించారని, సాక్షాత్తూ ముఖ్యమంత్రి జిల్లాలోనే కేవలం 145 పోస్టులు మాత్రమే నోటిఫికేషన్లు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వం మాటలు దేశాలు దాటుతాయే కాని చేతులు మాత్రం బడి కూడా దాటదన్నారు. ఐబి సిలబస్, సీబీఎస్ఈ సిలబస్ అంటూ ప్రగల్భాలు పలికే ఈ ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయులు లేకుం డా బోధన ఎలా చేయాలో అదైనా చెప్పాలన్నారు. లక్షలాది నిరుద్యోగులు డీఎస్సీ ప్రకటన కోసం గత కొన్ని సంవత్సరాలుగా కళ్ళు కాయలు కాసుకుని ఎదురుచూస్తున్నారని కానీ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా డీఎస్సీప్రకటించివారి ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. అంతేకాకుండా గతంలో ఉపాధ్యాయులు పోరాడి రద్దుచేసుకున్నఅప్రెంటిస్‌విధానాన్నితిరిగి అమలు పరుస్తామని చెప్పడం శోచనీయమన్నారు. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న తరుణంలో ఇలా నోటిఫికేషన్ విడుదలచేయడం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే అనివిమర్శించారు.నిజంగానేనిరు ద్యోగులపై ప్రేమ ఉంటేఅన్నిఖాళీలుభర్తీ చేయా లే కాని ఇలా ఎవరికీ లాభించనినోటిఫికేషన్‌లవల్ల ఎవరికి ఉపయోగపడుతుందని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులను నోటిఫికేషన్లద్వారా, ఉద్యోగులను మానసికంగా, ఆర్థికంగావేధిస్తున్నఈప్రభుత్వానికి రాబోవు ఎన్నికల్లోవారినుంచి తగిన బహుమతి లభిస్తుందన్నారు.

## ఆటో అదుపుతప్పి బోల్తా పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని డి రామాపురం వద్ద బుధవారం ఆటో అదుపు తప్పి బోల్తా పడి డ్రైవర్ బాదుల్లా కు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. లక్కిరెడ్డిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ బాదుల్లా పగలంతా ఆటో తిప్పి సాయంత్రం తన భార్యతో కలిసి దప్పేపల్లి రామాపురం వద్ద ఉన్న మామిడి తోట దగ్గరికి వెళ్లి వస్తుండగా డి రామాపురం క్రాసు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడి తీవ్ర గాయాలు అయ్యాయి.ఈమేరకు ఆటో లో ఉన్న డ్రైవర్ భార్య తన ఇంటికి బంధువులకు తెలియపరచగా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. కాళ్ళకు తలకు తీవ్ర గాయాలు కావడంతో కడప రిమ్స్ కు తరలించారు

## ఎస్ఆర్ఐటి కళాశాల ఎంబీఏ విద్యార్థుల ప్రతిభ

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** జేఎన్టీయూ అనంతపురం వారు జనవరి -2024 లోఎంబీఏ సెకండియర్ 3వ సెమిస్టరుకు నిర్వహించిన పరీక్ష ఫలితాలలో స్థాయి రాజేశ్వరి ఇన్సుట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థులు మొదటి స్థానం డి . తస్లీమ్ ఖానామ్, 82.07%,2వ స్థానం బి. స్వర్ణకుమారి 81.3%,3వ స్థానం . కె. ప్రపన్న లక్షి2 79%,4వ స్థానం కె. ధరణి,78.3% శాతం, మార్కులు 1, 2, 3 4, స్థానాలలో నిలిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్జునులను ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైప్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి , కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. వెంకటేశ్వర రెడ్డి , ఎంబీఏ ,హెచ్ ఓ డి షబావాబీ అధ్యాపకులు, తదితరులు అభినందించారు.




## నేడు రామాపురం మండల సర్వసభ్య సమావేశం

**రామాపురం మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం ఉదయం ఉదయం 10 గంటలకు మండల అధ్యక్షులు గడికోట విజయలక్ష్మి అధ్యక్షునలో సమావేశం జరుగుతుందని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు.ఈసమావేశంనకుమండలశాఖఅధికారులుగ్రామస్థాయి అధికారులు జెడ్పిటిసిఎంపీటిసి. సభ్యులు.సర్పంచులు హాజరుకావాలని ఆయన కోరారు.